# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





ముగిసిన వైఎస్ జగన్ పులివెందుల పర్యటన


కడప | సంపుటి:01 | సంచిక:47 | శనివారం | డిసెంబర్ 28, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana


# మన్మోహన్‌సింగ్ మరణం

# దేశానికి తీరని లోటు: సీఎం చంద్రబాబు



-మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు

- దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని వెల్లడి

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సీఎంతోపాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు శబరి, కేశినేని చిన్ని మన్మోహన్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు.దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చంద్రబాబు అన్నారు. మన్మోహన్ సింగ్ దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. ఆయన మృతి దేశానికి తీరని లోటన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతిపట్ల పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు సంతాపం ప్రకటించారు. ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశానిర్దేశం చేశారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గుర్తు చేశారు. ప్రధానిగా, ఆర్బీఐ గవర్నర్‌గా, ఆర్థికమంత్రిగా తనదైన ముద్రవేశారని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మన్మోహన్ మృతి దేశానికి తీరనిలోటని మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరమని పీసీసీ అ ధ ్యక్షురాలు షర్మిల అన్నారు. భారతదేశ ఆర్థిక రూపశిల్పి, సంస్కరణలకు ఆద్యుడు, అ విశ్రాంత యోధుడు, మ హోన ్నత నాయ కుడ ని కొనియాడారు. మన్మోహన్ మరణం దేశానికి తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, కేంద్ర ఆర్థిక మంత్రిగా అందించిన సేవలు అమూల్యమన్నారు. మన్మోహన్ ప్రభుత్వం తెచ్చిన సమాచార హక్కు చట్టం పౌరుల హక్కులను కాపాడితే, ఉపాధి హామీ పథకం నిరుపేదల జీవితాలకు మార్గదర్శి అయిందని గుర్తు చేశారు.

## దేశాన్ని ఆర్థికంగా మన్మోహన్ కొత్త పుంతలు తొక్కించారు : ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



మన్మోహన్‌సింగ్ మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఉపముఖ్యమంత్రి పవన్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా మన్మోహన్ కొత్త పుంతలు తొక్కించారని కొనియాడారు మన్మోహన్‌సింగ్ అందించిన సేవలు చిరస్మరణీయమైనవని వివరించారు. మన్మోహన్‌సింగ్ మృతి పట్ల మంత్రి లోకేశ్ సంతాపం తెలిపారు. ఆయన ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. మన్మోహన్‌సింగ్ మృతి దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు.

# మన్మోహన్ సింగ్‌కు కేంద్ర కేబినెట్ ఘన నివాళి

## - శనివారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు





న్యూఢిల్లీ:మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను కేంద్ర ప్రభుత్వం శనివారం అధికారిక లాంఛనాలతో రాజ్‌ఘాట్ సమీపంలో నిర్వహించనుంది. అంతిమ యాత్ర ఉదయం 9.30 గంటలకు ఏఐసీసీ ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమౌతుందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు."ప్రస్తుతం మన్మోహన్ సింగ్ పార్థివ దేహం మోతీలాల్ నెహ్రూ రోడ్డులోని ఆయన నివాసంలో ఉంది. రేపటి ఉదయం వరకు ప్రజలు అక్కడి వచ్చి నివాళులు అర్పించవచ్చు. డిసెంబర్ 28న అంటే శనివారం ఉదయం 8 గంటలకు ఆయన భౌతిక కాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్తాం. అక్కడ ఉదయం 8.30 నుంచి 9.30 మధ్య ప్రజలు, పార్టీ కార్యకర్తలు నివాళులు అర్పించేందుకు అవకాశం ఇస్తాం. 9.30 గంటల తరువాత అక్కడి నుంచి శ్మశాన వాటికకు మన్మోహన్ సింగ్ అంతిమ యాత్ర మొదలవుతుంది" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేంద్ర కేబినెట్ శుక్రవారం సంతాపం తెలిపింది. మన్మోహన్ గొప్ప రాజనీతిజ్ఞుడని, విశిష్ట నాయకుడిని కొనియాడింది.

ప్రధాని మోదీ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో, మాజీ ప్రధాని మృతికి సంతాప సూచికంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. తరువాత సంతాప తీర్మానాన్ని ఆమోదించారు.జనవరి 1 నుంచి 7 రోజులపాటు సంతాప దినాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంతేకాదు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలకు హాఫ్‌డే సెలవు ప్రకటించింది.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై ప్రపంచ దేశాలకు చెందిన నేతలు సంతాపం తెలిపారు. మన్మోహన్‌ను ఒక ఛాంపియన్‌గా, దూరదృష్టి గల ఆర్థికవేత్తగా, భారతదేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా అభివర్ణించారు. తమ దేశాలతో భారత్‌కు ఏర్పడిన బంధంలో మన్మోహన్ సహకారాన్ని, స్నేహపూర్వక సంబంధాలను గుర్తు చేసుకున్నారు.



## జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నాడు -అనగాని సత్యప్రసాద్

2



## సూర్యుడికి అత్యంత దగ్గరగా పార్కర్ సోలార్ ప్రోబ్

2



## ప్రభుత్వం జనంపై విద్యుత్ చార్జీల భారం మోపుతోంది : అంబటి



## విద్యుత్ చార్జీలు పెంచి సిగ్గు లేకుండా వైసీపీ నేతలు ధర్నాలు చేస్తున్నారు

మంత్రి గుమ్మడి సంధ్యారాణి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- జగన్ ప్రభుత్వంలో పది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి సిగ్గు లేకుండా వైసీపీ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. మనమే చార్జీలు పెంచి మనమే ధర్నా చేయటం ఏంటని వైసీపీ నేతలు అనుకుంటున్నారని చెప్పారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి మతిభ్రమించిందని విమర్శలు చేశారు. విజయసాయిరెడ్డి బంధువుల నాసిరకం బొగ్గుతో విద్యుత్ సంస్థకు తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. విజయసాయిరెడ్డి అండ్ కో వేలాది కోట్లు దోచిన ఘనులని ఆరోపిం చారు. అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి కొంప వదిలి రాని జగన్ ఇప్పుడు తగుద నమ్మ అంటూ బయలుదేరారని ఆక్షేపిం చారు. రైతులు ధాన్యం అమ్మిన మూడు గంటల్లో వారి ఖాతాలో నగదు జమ అవుతుందని స్పష్టం చేశారు. రాక్షస పాలన ఎలా ఉంటుందో మీరు చూపిస్తే ప్రజా రంజక పాలన ఎలా ఉందో చంద్రబాబు చూపిస్తున్నారని ఉద్ఘాటించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్ జల్సా పథకాలు అందరు చూశారని మంత్రి సంధ్యారాణి తీవ్ర విమర్శలు గుప్పించారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుపై వైసీపీ నిరసన



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఎన్నికల సమయంలో కరెంటు ఛార్జీలను తగ్గిస్తామని నమ్మబలికి.. అధికారంలోకి వచ్చాక రూ.15,485.36 కోట్ల భారాన్ని చంద్రబాబు ప్రజలపై మోపారని.. వైఎస్సార్సీపీ ఆరోపించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కరెంటు ఛార్జీల పెంపునకు నిరసనగా వైసీపీ ఆందోళనలు చేసింది. పార్టీ చీఫ్ జగన్ పిలుపుతో.. శ్రేణులు కదం తొక్కారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద వైసీపీ నేతలు, కార్యకర్తల నిరసన కార్యక్రమాలు చేపట్టారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద వైయస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తల నిరసన కార్యక్రమాలు చేపట్టారు.పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. నగరిలో మాజీ మంత్రి రోజా ఆధ్వర్యంలో



నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పుత్తూరు ఆరేటమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి.. అక్కడి నుంచి డీఈఈ కార్యాలయం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.

మరిన్ని వివరాలు లోపలిపేజీల్లో





# ఆ ధర్నాలేవో జగన్ ఇంటి ముందు చేయండి

-విద్యుత్ చార్జీలు పెంచారంటూ ధర్నాలు చేస్తున్న వైసీపీ నేతలు

-జగన్ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్న మంత్రి నిమ్మల

-తానే చార్జీలు పెంచి తానే



2

ధర్నా చేస్తున్న వ్యక్తి జగన్ అంటూ విమర్శలు

## రద్దీగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏపీలో రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే చార్జీల పెంపుదలపై ప్రతిపాదనలను అధికారులు ప్రభుత్వం ముందుంచారు. జనవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలను అమలు చేయాలని భావించినప్పటికీ, విధివిధానాలపై కసరత్తులకు మరికొంత సమయం పట్టేట్టు ఉండడంతో ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. ఇక, కొత్త చార్జీల అమలు ఎప్పటి నుంచి అనేది కచ్చితంగా తెలియకపోయినప్పటికీ... రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు ఖాయమైన నేపథ్యంలో, ఇవాళ రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు రద్దీతో కిటకిటలాడాయి. చార్జీలు పెంచేంత వరకు ఆగకుండా... ఆస్తుల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కోలాహలం నెలకొంది. సాధారణ దినాలతో పోల్చితే రెట్టింపు సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.కాగా, కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలపై సోమవారం నాడు స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

# సూర్యుడికి అత్యంత దగ్గరగా పార్కర్ సోలార్ ప్రోబ్

నాసా :నాసా తన పార్కర్ సోలార్ ప్రోబ్ గురించి శుక్రవారం ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. డిసెంబర్ 24 న ఈ ప్రోబ్ సూర్యుడికి అత్యంత సమీపంగా చేరింది. ఈ ప్రోబ్, సూర్యుడి ఉపరితలానికి కేవలం 3.8 మిలియన్ మైళ్లు దూరంలో ప్రవేశించింది.

ఇది ఇప్పటివరకు మానవ నిర్మిత అంగీకారాల ద్వారా సూర్యుడికి అత్యంత దగ్గరగా చేరుకున్న ప్రయాణంగా పేర్కొనబడింది.పార్కర్ సోలార్ ప్రోబ్, సూర్యుడి బాహ్య వాతావరణమైన 'కరోనా'లోకి ప్రవేశం చింది. ఈ ప్రయాణం ద్వారా శాస్త్రవేత్తలు సూర్యుడి శక్తి, ప్రభావాలు మరియు దాని చుట్టూ జరిగే ప్రక్రియలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయోగం భూమి వాతావరణంపై కూడా ప్రభావం చూపించే అవకాశాలను పరిశీలిస్తోంది. సూర్యుడి శక్తి భూమి మీద వాతావరణ మార్పులు, జీవన వృద్ధి, మరియు అంతరిక్షపరమైన పరిస్థితులపై ప్రత్యేకంగా ప్రభావం చూపిస్తుంది.

దీంతో భవిష్యత్తులో భూమి వాతావరణంలో సంభవించవలసిన మార్పులను అంచనా వేయడంలో కూడా ఈ పరిశోధన సహాయపడగలదు.ఈ ప్రయోగం, సూర్యుడి శక్తి, దాని నిర్మాణం మరియు భూమి వాతావరణంపై దాని ప్రభావాలను అర్థం చేసుకోవడంలో కీలకమైంది. పార్కర్ సోలార్ ప్రోబ్ ద్వారా అందుకున్న డేటా, భవిష్యత్తులో భూమి వాతావరణంలో సంభవించవలసిన మార్పులను అంచనా వేయడానికి సహాయపడుతుంది. ఈ ప్రోబ్ 2025 జనవరి 1న మరింత సమాచారం పంపిం చనుంది.

ఈ డేటా, సూర్యుడి గురించీ మరింత అవగాహన పెంచేందుకు శాస్త్రవేత్తలకు ఉపకరిస్తుంది. ఈ ప్రయోగం, సూర్యుడి గురించి మాకు ఇంకా తెలియని విషయాలను అర్థం చేసుకోవడంలో కొత్త దృష్టిని తెస్తుంది, అని నాసా వెల్లడించింది.

## ముగిసిన మండల దీక్ష ..29 వరకు అయ్యప్ప ఆలయం మూసివేత



శబరిమల : దేశంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శబరిమల అయ్యప్ప ఆలయంలో మండల దీక్షల సీజన్ ముగిసింది. నిన్న మధ్యాహ్నం మండల పూజ అనంతరం ఆలయం మూసివేశారు. ఈ నెల 29 వరకు ఆలయం మూసి ఉంచుతామని, తిరిగి మకర విళక్కు సీజన్ కోసం డిసెంబరు 30న సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తామని దేవస్థానం వర్గాలు వెల్లడించాయి. జనవరి 14న మకర విళక్కు పర్వదినం సందర్భంగా లక్షలాదిగా అయ్యప్ప భక్తులు శబరిమలకు తరలివస్తారు. కాగా, ఈ ఏడాది అయ్యప్పస్వామిని 32,39,756 మంది దర్శించుకున్నారు. గతేడాది 28,42,447 మంది స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## కేంద్ర మంత్రి సన్నిహితుడిపై ఈడీ ఫోకస్



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రి, లోక్ జన శక్తి (రామ్ విలాస్ పాశ్వాన్) అధినేత చిరాగ్ పాశ్వాన్‌కు అత్యంత సన్నిహితుడైన హులాస్ పాండే నివాసం, సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం తనిఖీలు నిర్వహించింది. అందులోభాగంగా పాట్నా, బెంగళూరు, న్యూఢిల్లీలో సోదాలు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్థిక అవకతవకలు నేపథ్యంలో ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది.

# ప్రజా ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 19 వినతలు

**-ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి, పరిష్కారానికి చర్యలు చేపట్టాలి**

**-జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్**

ప్రజాభూమి శ్రీకాకుళం(కాశీబుగ్గ):-

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం లో వచ్చే ప్రజా ఫిర్యాదులు ను పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి ఐపీఎస్ శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన (మీకోసం) ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి 19 వినతలు స్వీకరించడం జరిగింది.ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. కాశీబుగ్గ, పలాస పరిసర ప్రాంత ప్రజలు కొరకు శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" నందు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను గూర్చి సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సివిల్, కుటుంబ కలహాలు, ఆస్తి, కొట్లాట,మిస్సింగ్, ఇతరత్రా అంశాలపై మెత్తానికి 19 ఫిర్యాదులు అందాయి. ఆయా పిర్యాదులు పై తీసుకున్న చర్యలు ను నివేదిక రూపంలో నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని సూచించారు.



# విద్యుత్ చార్జీలు పెంపుపై వైసీపీ శ్రేణిలు నిరసన

ప్రజాభూమి పలాస:

మాజీ మంత్రి డాక్టర్ సీదిరి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.కరెంటు చార్జీలు బాదుడు పై వైఎస్ఆర్సీపీ పోరుబాట. ప్రజలు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో భారీ ర్యాలీ..నాటి ప్రతిపక్ష నేత మరియు నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు టి.డి.పి-జనసేన-బి.జె.పి కూటమి ఎన్ని కల ముందు మరియు ఎన్ని కల ప్రచారంలో విద్యు త్ (కరెంట్ ) చార్జీలు పెంచమని మరియు కరెంట్ చార్జీలు తగ్గిస్తాము,అని ఎక్క డ బడితే అక్క డ హామీలు ఇచ్చి నారు కానీ 2024 నవంబర్ నెలలో రూ. 6,072 .86 కోట్లు మరియు డిసెంబర్ నెలలో రూ. 9,412.50 కోట్లు కలిపి మొత్తంగా రూ. 15,485.36 కోట్లు 6 నెలల వ్యవధిలో ప్రజలు పై మోయలేని భారం వేసి బాదుడే-బాదుడు కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టింది అంతేకాక ఎస్.సి/ఎస్టీ లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం . కానీ వేలకొలది కరెంట్ బిల్లులు వస్తున్నవి . అదే విధంగా దళితులు, గిరిజనులు, బి.సి లు మరియు పేదప్రజల నడ్డి విరిచేలా పెంచిన కరెంట్ చార్జీల భారం తగ్గించమని మరియు ఎన్ని కల హామీని నెరవేర్చ మని కోరుకుట కు వినతి పత్రం /ఏ.డి.ఇ , ఎ.పి.ఇ.పి. డి.సి. యల్ పలాస వారికి ప్రజలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అందజేశారు.









# వజ్రపు కొత్తూరు లో నూతన సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

ప్రజాభూమి పలాస:

నాడు వైసిపి హయాంలో గ్రామాల్లో కక్షలు కనిపించాయినేడు అదే గ్రామాల్లో అభివృద్ధి బాటలు కనిపిస్తున్నాయి.నూతన సిమెంట్ రోడ్డు కు శంకుస్థాపన .కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపు కొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం పంచాయతీలో సుమారు 15 లక్షల రూపాయలతో ( బిఎస్ఎన్ఎల్ టవర్ నుండి గేదల సుందర రావు ఇంటి వరకు) నూతన సిమెంట్ రోడ్డుకు ( సి.సి రోడ్డు) శుక్రవారం శంకుస్థాపన చేసిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు అప్పల రాజు హయాంలో గ్రామాల్లో కక్షలు కనిపించాయి అని,నేడు అదే గ్రామాల్లో శిరీషమ్మ సహకారంతో అభివృద్ధి బాటలు కనిపిస్తున్నాయి అని చెప్పారు.

రానున్న ఐదు సంవత్సరాలలో ప్రతి వీధిలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యం, ఎస్ఎంసి చైర్మన్ శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు చంద్రయ్య, తుంభనాదం, మోహనరావు, ముఖలింగం, శంకరరావు, సైని చినబాబు, చక్రి మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

## ఆ ధర్నాలేవో జగన్ ఇంటి ముందు చేయండి: మంత్రి నిమ్మల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

జగన్ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నా చేస్తున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల నెత్తిన విద్యుత్ చార్జీల బండ వేసిందంటూ వైసీపీ నేతలు ధర్నాలు చేస్తుండడం పట్ల నిమ్మల తీవ్రస్థాయిలో స్పందించారు. విద్యుత్ చార్జీలు పెంచింది జగనే కాబట్టి, ఆ ధర్నాలేవో జగన్ ఇంటి ముందు చేయాలని వైసీపీ నేతలకు సూచించారు. విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై రూ.16 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. మరోవైపు డిస్కంలపై రూ.18 వేల కోట్ల బకాయిల భారం పడిందని, అది ఇప్పుడు ప్రజలపై ప్రభావం చూపుతోందని అన్నారు. కమీషన్లకు కక్కుర్తిపడి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేశారని మంత్రి నిమ్మల ఆరోపించారు. 2014-19 కాలంలో ఏపీని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు.

## జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నాడు : అనగాని సత్యప్రసాద్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మాజీ సీఎం వైఎస్ జగన్ పై రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. ఈరోజు మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. 'తన పాలనలో రాష్ట్ర విద్యుత్ రంగంపై దాదాపు లక్షా 30 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నారు. యూనిట్ కు ఐదు రూపాయలకు దొరికే విద్యుత్ కు బదులు 8 నుండి 14 రూపాయల వరకు కొనుగోలు చేసి ప్రజలపైన జగన్ రెడ్డి మోయలేని భారాన్ని మోపారని ఆయన మండిపడ్డారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఎలను రద్దు చేసి, ఏపీకి 10 వేల మెగా వాట్ల పునారుత్పాదక విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశారని మంత్రి విమర్శించారు. 2022 నుండి 2024 వరకు రెండేళ్ల కాలానికి రూ. 17 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీలను పెంచాలని అనాడే జగన్ సర్కార్ ఆమోదించింది. ఆ ట్రూ అప్ ఛార్జీలనే రెండేళ్ల పాటు పెంచకుండా ప్రస్తుతం డిసెంబర్ నుండి అమలు చేయాలంటూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. తాను పెంచాలని సూచించిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా తానే పోరాడం చేయడం పిచ్చి తుగ్లక్ జగన్ కు మాత్రమే చెల్లిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

## ప్రభుత్వం జనంపై విద్యుత్ చార్జీల భారం మోపుతోంది : అంబటి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ ఏపీ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గుంటూరులో నిర్వహించిన వైసీపీ నిరసన కార్యక్రమంలో మాజీమంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. 'తమ్ముళ్లు మీరు మాకు ఓటు వేయండి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తగ్గించడం సంగతి దేవుడు ఎరుగు, చార్జీల మోత మోగుతుంది. వైసీపీకి 11 సీట్లు అనుకోవద్దు, సంబర పడవద్దు... 40 శాతం ఓట్లు ఉన్నాయి అన్న విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలి' అని ఆయన అన్నారు. సిఎంగా జగన్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని ఇచ్చిన జగన్మోహన్ రెడ్డిని కాదని, కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓట్లు వేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, ప్రజల తరఫున పోరాడితే, వైసీపీ నాయకులు పై సోషల్ మీడియా పేరుతో కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా టోల్ చార్జీలు వసూలు చేయాలని చూస్తుందని, ఆ విషయాన్ని నిలదీస్తే తప్పా? అని ఆయన ప్రశ్నించారు. నాతో సహా ,వైసీపీ సీనియర్ నాయకులు, అందరి మీద కేసులు పెడుతున్నారని, కేసులకు భయపడి రాజకీయాలు చేసేవాళ్లం కాదన్నారు. విద్యుత్ చార్జీలతోపాటు, ప్రజా వ్యతిరేక, పరిపాలనపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వరి ధాన్యానికి బస్తాకు కనీసంరూ. 1740 గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఇప్పటివరకు ఒక్క బస్తా కూడా గిట్టుబాటు ధరకు కొనలేదని, 1300కు, 1400కు బేరాలు ఆడి మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారన్నారు. అయినా ప్రభుత్వానికి పట్టడం లేదని అంబటి తీవ్రంగా ఆరోపించారు.

## వైసీపీకి రాజీనామా చేసిన మాజీ ఐఏఎస్ ఇంతియాజ్ అహ్మద్

**-కర్నూలు ఇన్చార్జి ఇంతియాజ్ అహ్మద్ రాజీనామా**

**-ఇక రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటన**



ప్రజాభూమిప్రతినిధి,కర్నూలు:-

జగన్ నాయకత్వంలోని వైసీపీ నుంచి మరో నేత బయటికి వచ్చారు. మాజీ ఐఏఎస్ అధికారి, కర్నూలు వైసీపీ ఇన్చార్జి ఇంతియాజ్ అహ్మద్ పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు ఆయన ఇవాళ ప్రకటించారు. ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సూచన మేరకే రాజీనామా చేశానని వెల్లడించారు. ఇక మీదట సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. గత ఎన్నికల్లో ఇంతియాజ్ అహ్మద్ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ తరఫున పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఆయన ఓటమిపాలయ్యారు. 2019లో వైసీపీ గెలిచాక ఇంతియాజ్ అహ్మద్ కృష్ణా జిల్లా కలెక్టర్ గా పనిచేశారు. పదవీ విరమణ సమయం సమీపిస్తుండడంతో, ఆయన రాజకీయాలపై ఆసక్తి ప్రదర్శించారు. దాంతో, జగన్ ఆయనను పార్టీలోకి తీసుకోవడమే కాకుండా, కర్నూలు సిట్టింగ్ ఎమ్మెల్యేను సైతం కాదని టికెట్ కేటాయించారు. కానీ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇంతియాజ్ అహ్మద్ ఓటమి పాలయ్యారు. ఈ స్థానంలో టీడీపీ నుంచి టీజీ భరత్ విజయం సాధించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంతియాజ్ అహ్మద్ పార్టీ కార్యకలాపాల్లో పెద్దగా కనిపించింది లేదు.

## సీజ్ ది షిప్ కాదు, సీజ్ ది ప్రైవేట్ గూడౌన్స్ చేయండి.

### కేంద్ర గెడ్డంగుల (సి జీ సి )హమాలీ కార్మికులను ఆదుకోండి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కార్మికుల వినతి.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ సిడబ్ల్యుసి గోడౌన్స్ కార్మికుల కమిటీ సమావేశం జరిగింది, ఈ సమావేశానికి యూనియన్ గౌరవ అధ్యక్షులు రంబాల సతీష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కేంద్ర గిడ్డంగుల లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఉపాధి లేక కుటుంబ పోషణ భారం అవుతుందని గత ప్రభుత్వంలో ఎన్ని వినతులు ఇచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 5 ఏళ్లలో పుట్టగొడుగుల్లాగా ప్రైవేటు గోడౌన్లు పుట్టుకొచ్చాయని, దీంతో సివిల్ సప్లై అధికారులు, ఇతర అధికారులు ముందుగా ప్రభుత్వ గోదాముల్లో సరుకు నింపకుండా కమిషన్లకు కక్కుర్తి పడి ప్రైవేటు గోడౌన్ యాజమాన్యాలతో చేతులు కలిపి ప్రైవేటు గూడౌన్లోకే సరుకులు తరలిస్తున్నారని, ఈ పరిస్థితిని అదునుగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ గోదాములను ప్రైవేటుపరం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమగ్ర విచారణ జరిపించి అటువంటి గోదాములు పైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ రంగ గోదాములకు సరుకులను కేటాయించాలని తద్వారా ప్రభుత్వ రంగ గోదాములలో పనిచేస్తున్న కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ట్రేడ్ యూనియన్ ఎఫ్ ఎన్ టీ యు ఆధ్వర్యంలో దశలవారి పోరాటం చేస్తామని తెలిపారు ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు శివాజీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి జె.కె.సి.టి, 5 వేలు రూపాయల వితరణ.

ప్రజాభూమి, వి.ఆర్.పురం,



కూనవరం మండలంలోని నర్సంపేట గ్రామానికి చెందిన భద్రం,ఆనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ఆ కుటుంబం (ఆసరా)పెద్ద దిక్కును కోల్పోయింది. విషయం తెలుసుకున్న జె.కె.సి.టి,ట్రస్ట్, చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మొహమ్మద్ జమాల్ ఖాన్, 5000/- రూపాయల నగదును భార్య కృష్ణవేణికి జె.కె.సి.టి,ట్రస్ట్ సభ్యుల ద్వారా శుక్రవారం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ట్రస్ట్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ, అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రముఖ వైద్యులు జమాల్ ఖాన్, ఈకార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, పోడియం అప్పారావు, బరపాటి ప్రకాశరావు, గడేసుల ప్రేమ్ చంద్, చెలికాని ఉమామహేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు షేక్ రసూల్, సోడే రమేష్, పరిటాల అరుణ,వెంకన్న, కర్రీ సుదర్శన్ రావు, మన్నే సందీప్, మడకం చిన్ని,సోయం రఘునాథ్,%జ%సోడే రావణయ్య, సోయం చందర్ రావు, సోయం సీతయ్య, సోయం వెంకటేష్,సోడే కళ్యాణ్, సోడే సీతయ్య, కిచ్చాచంద్రయ్య, కారం వినోద్, సోడే బుచ్చిరాజు, సోడే చిన్నరాం, తదితరులు పాల్గొన్నారు.

## గోకవరంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



ప్రత్తిపాడు లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల్లో జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని, పిఠాపురం, పెద్దాపురం, రాజానగరం, అనపర్తి, నియోజకవర్గాలకు సంబంధించి పుష్కర ఎత్తిపోతల పథకం సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం అనంతరం డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ ని ఎన్నుకోవడం తదుపరి వారంతా పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా నన్ను ఎన్నుకోవడంతో ఈ నియోజకవర్గాల సంబంధించిన శాసనసభ్యులందరినీ మర్యాదపూర్వకంగా కలుస్తూ వస్తున్నానని అందులో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే సత్య ప్రభ గారిని కూడా కలవడం జరిగిందని వీరందరి సహకారంతో పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సకాలంలో నీరందించే విధంగా పుష్కరకాలంలో ఆధునికరణ కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, భూపాలపట్నం ప్రసాద్, కింగం రమణ తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘమును సందర్శించిన రాష్ట్ర సమన్వయ కర్త ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్.

ప్రజాభూమి గండేపల్లి.



కేంద్ర సహకార శాఖ, భారత ప్రభుత్వం మల్టీ పర్పస్ సేవా కేంద్రాలుగా ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘములు దేశవ్యాప్తంగా సహకార సంస్థల పునరుద్ధరణకి కేంద్ర సహకార శాఖ తీసుకుంటున్న రకరకాల సంస్కరణల గురించి సంఘాలలో జరుగుతున్న కంప్యూటర్ కరుణ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్స్ గా రూపొందించుట అదే విధంగా జన ఔషధ కేంద్రాల ఏర్పాటు, సహకార సంఘాల పరిధిలో గోదాముల నిర్మాణం, సంఘ నిర్వాహణలో పారదర్శకత జవాబుదారీతనం వంటి అంశాలు, సభ్యుల భాగస్వామ్యం వంటి అంశాలు సంఘాల యొక్క మునుగడని సంఘాల లాభదాయకతని ప్రభావితం చేస్తాయని డాక్టర్ శ్రీనివాస్ గారు అన్నారు కేంద్ర ప్రభుత్వం సూచించిన విధానాల ప్రకారం సహకార సంఘాలు కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారి యొక్క ఆర్థిక వనరులను పెంపొందించుకోవడానికి అవకాశాలు మెండుగా ఉంటాయని డాక్టర్ శ్రీనివాస్ గారు అభిప్రాయ పడినారు.సంఘములలో కంప్యూటరీకరణ ద్వారా సంఘ నిర్వహణ లో పారదర్శకత, సభ్యులలో విశ్వాసం కలిగించ వచ్చునని, సిబ్బంది సమర్ధత, నైపుణ్యాలు కలిగి ఉండాలని డాక్టర్ శ్రీనివాస్ సూచించారు.ఈ కార్యక్రమం లో డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ శ్రీ రాధా కృష్ణ, సీఈఓ శ్రీ కనక రాజు, సంఘం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత వైఎస్ జగన్ దే

### వైకాపా ప్రభుత్వంలోనే ప్రజలపై విద్యుత్ భారం.. ఆ పాపం వైకాపాదే

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల



గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యుత్తు చార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపారని, విద్యుత్ చార్జీల పెంపు పాపం వైయస్ జగన్మోహన్ రెడ్డి దే అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు శుక్రవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆనాడు వైకాపా ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ చార్జీలకు, ఈనాడు రాష్ట్రంలోని వైకాపా నాయకులు పోరు బాట పేరుతో నిరసన తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనాలోచిత నిర్ణయాలతో అటు రాష్ట్రాన్ని ఇటు విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు అన్ని నెరవేరు స్తున్నారని, విద్యుత్ చార్జీలు కూడా పెంచరని ఆయన అన్నారు. విద్యుత్ కొనుగోలు పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించేందుకు అనేక సంస్థలు పోటీ పడుతున్నాయని మరో రెండు మూడు సంవత్సరా లలో భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం మిగులు విద్యుత్ లో ముందుకు సాగి, ప్రజలకు రైతులకు పారిశ్రామికవేత్తలకు తక్కువ ధరకే విద్యుత్ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మైసూరా రెడ్డి, రమణారెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేద్దాం

### జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బయ్య

ప్రజాభూమి, పులివెందుల/వేముల



సమిష్టి కృషితో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేద్దామని వేముల జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ రామసుబ్బయ్య తల్లిదండ్రులను, అధ్యాపకు లను కోరారు శు క్రవారం జూనియర్ కళాశాలలో ఆయన అధ్యాపకులతో కలిసి తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల దశ విద్యార్థులకు కఠినమైనదని,నేటి సమాజంలో పిల్లలు చెడు వ్యసనాలతో ప్రక్కదారి పడుతూ వారి విలునైనా సమయ్నా వృధా చేసుకుంటూ, వారి అందమైన జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నారని, క్రమం తప్పకుండా కళాశాలకు పంపేందుకు తల్లి దండ్రులు చొరవ చూపాలన్నారు . అంతేకాకుండా కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, కళాశా లకు పంపే బాధ్యత తల్లిదండ్రులదే అని ఆయన అన్నారు అనంతరం ఇంటర్మీడియట్ బోర్డు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్ప్ పథకం గురించి తల్లిదండ్రులకు స వివరంగా తెలియజేశారు అంతేకాకుండా 2025 జనవరి మొదటి వారం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గురించి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చిం చారు. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు , బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మాధవేశ్వరి దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాతా

ప్రజాభూమి, వేంపల్లె





స్థానిక పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన 120 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాసం 2వ శుక్రవారం పురస్కరించుకుని ఆలయం అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో మూల విరాట్ అమ్మవారిని శ్రీ మాధవేశ్వరి దేవిగా అలంకరించి, ఉత్సవ విగ్రహ అమ్మవారిని తులసి మాలలతో గోదాదేవిగా అలంకరించి దర్శనం కల్పించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ఆలయంలో ఉదయం 5 గంటలకు దశ హారతులు, మంత్రపుష్పం వేద మంత్రోచ్చరణతో నిర్వహించినట్లు తెలిపారు. ఇలా ధనుర్మాసంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకారం చేసి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పింస్తున్నట్లు తెలిపారు. అలాగే వాసవి మాతను పల్లకిలో కూర్చోబెట్టి భుజాల మీద ఎత్తుకొని ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. వేంపల్లె పట్టణ ఆర్యవైశ్య మహిళలు కుంకుమ పూజ, కుంకుమార్చన, లలితా సహస్ర నామాలు, వాసవి అష్టోత్తర నామావలి పారాయణం చేశారు. అనంతరం భక్తులకు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, ఆర్యవైశ్య మహిళా మండలి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పేదప్రజల ఆరోగ్య భద్రత - టిడిపి బాధ్యత

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పేదప్రజల ఆరోగ్య భద్రత తెలుగుదేశం పార్టీ బాధ్యత అని అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు శుక్రవారం ఆయన నివాసంలో పులివెందుల నియోజకవర్గాని కి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సుమారు 10 మంది బాధితులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత మా ప్రభుత్వానిదని అన్నారు.పేద ప్రజలు డబ్బులు లేక వైద్యానికి దూరం అవ్వకూడదని, అన్ని రకాల రోగాలను ఆరోగ్య శ్రీ లో ప్రభుత్వం పొందుపరిచిందని, దాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు.ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు కృతని శ్చయంతో ఉన్నారన్నారు.ఈ సందర్భంగా చెక్కుల అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు, శాసనమండలి సభ్యులు రామ గోపాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రహంతుల్లా, శివారెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ చరితార్థుడు, చరిత్రకారుడు, కారణజన్ముడు

### - డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



భారత మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రపంచ చరిత్ర లోనే విశిష్టమైన, విలక్షణ మైన నాయకుడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు.శుక్రవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ . ఆయన ఆర్థిక మంత్రి గా వచ్చేనాటికి దేశం ఆర్థిక సంక్షోభం లో వుంది విదేశీ మారక నిల్వలు 2 వారాలకు సరిపడే విధంగా కేవలం 100 కోట్ల డాలర్లు మాత్రమే వుండేవి అటువంటి క్లిష్ట పరిస్థితిలో సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ సూత్రాలతో దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించిన ఆర్థిక మాంత్రికుడనీ తులసి రెడ్డి శ్లాఘించారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు. తులసి రెడ్డి తో పాటూ కాంగ్రెస్ నాయకులు జానకి రాం(సాయి), రామకృష్ణ, ఉత్తన్న, ఆరుసేర్ల సుబ్బ రాయుడు, వేమయ్యా, నాగరాజు, మాష్, వెంకటేష్, రమణ, వినయ్, పవన్ కుమార్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

## 31న జరగనున్న రెవెన్యూ సదస్సు 7 తేదీకి మార్పు.

ప్రజాభూమి, లేపాక్షి:



ప్రజా సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సు లో స్వల్ప మార్పు జరిగినట్లు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేంద్ర ప్రభుత్వం జనవరి ఒకటవ తేదీ వరకు సంతాపదినాలుగా ప్రకటించింది. దీంతో ఈనెల 31న మానేపల్లి లో జరగాల్సిన రెవిన్యూ సదస్సు జనవరి ఏడవ తేదీకి మార్చినట్లు ఆమె తెలిపారు. పంచాయతీ ప్రజలు, అధికారులు గమనించాలని ఒక ప్రకటనలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి కోరారు

## విద్యుత్ చార్జీల పెంపును తక్షణమే తగ్గించాలి

### -వైయస్సార్సీపి పోరుబాట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



ప్రజాభూమి, రాప్తాడు

ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ విధంగా విద్యుత్ చార్జీల పెంపును తక్షణమే నిలిపివేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం వైయస్ఆర్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీ శ్రేణులు వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మాజీఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేశారు అనంతరం పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే రద్దు చేయాలని ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించి విద్యుత్ ఏ ఈకి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ప్రకాష్ రెడ్డి మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్దాల హామీలు ఇచ్చి గద్దెనిక్కాడని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమాల్లో కూటమి ప్రభుత్వాన్ని ఎండగడతామని అన్నారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి ,బోయ రామాంజనేయులు ,జూటూరు శేఖర్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రమాదం కేసులో ముద్దాయికి జైలు శిక్ష

ప్రజాభూమి రాప్తాడు

రోడ్డు ప్రమాదం కేసులో ఈడిగ గోపాలకృష్ణ అనే ముద్దాయికి ఏడాది జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ అనంతపురం స్పెషల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి సృజన్ కుమార్ శుక్రవారం తీర్పు వెలువరించారు.ఈమేరకు మొబైల్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.శ్రీనివాసులు తెలిపిన వివరాలను రాప్తాడు సీఐ శ్రీహర్ష వెల్లడించారు. 2017లో మరూరు జాతీయ రహదారిపై మూగి నర్సింహులు (46)రోడ్డు దాటుతుండగాఈడిగ గోపాలకృష్ణ అనే డ్రైవర్ బొలెరో వాహనాన్ని నిర్లక్ష్యంగా నడుపుతూ ఢీకొనగా నర్సింహులు మరణించాడు. మరూరు గ్రామానికి చెందిన కదిరన్న కుమారుడు ఎస్.నారాయణ పిర్యాదు మేరకు కేసు విచారణలో భాగంగా అప్పటి ఎస్ఐ ధరణి బాబు దర్యాప్తు చేశారు. కేసుపై విచారణ జరిపిన జడ్జి నిందితునికి శిక్ష విధించారు . కోర్టు కానిస్టేబుల్ గా సంతోష్ కుమార్ హాజరయ్యారు.

## మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

### వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి మండిపాటు

#### విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్



ప్రజాభూమి, అనంతపురం

అధికారం కోసం ప్రజలను నమ్మించడం సీఎం కుర్చీలో కూర్చోగానే మోసం చేయడం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని మండిపడ్డారు. ప్రజలను దగా చేయడం..వంచించడం..నిట్టనిలువునా ముంచడంలో చంద్రబాబు ట్రిబుల్ పీహెచ్‌డీలు చేశారన్నారు. కరెంట్ చార్జీల బాదుడుపై శు క్రవారం వైఎస్ఆర్సీపీ పోరుబాట నిర్వహించింది. నగరంలోని పాతూరులో ఉన్న బ్రహ్మం గారి గుడి వద్ద నుంచి పవర్ ఆఫీస్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పారని, దానర్థం పేదలపై రూ.15 వేల కోట్ల కరెంట్ చార్జీల భారం మోపడమా? అని ప్రశ్నించారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ర్యాలీ అనంతరం ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మొత్తం రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడు అత్యంత దారుణం. అనంతపురం జిల్లాలో 6,95723 గృహ వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వాణిజ్య అవసరాల కనెక్షన్లు 82,553.. పరిశ్రమలకు సంబంధించి 5686 కనెక్షన్లు ఉన్నాయి. ఈ ఏడాది అక్టోబర్లో వచ్చిన కరెంటు బిల్లులకు, నవంబర్, డిసెంబర్లో వచ్చిన కరెంటు బిల్లుల్లో బాదుడు కనిపించడంతో ప్రజలు భీతిల్లుతున్నారు. దాదాపు 35 శాతానికి పైగా అదనపు భారం పడుతుండడంతో వినియోగదారులు గగ్గోలు



పెడుతున్నారు. బిల్లులు కట్టని వారి ఇళ్లకు వెళ్లి కరెంటు మీటర్లు తొలగిస్తున్నారు. చాలీ చాలని జీతాలతో, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద ప్రజలపై చార్జీల పిడుగు పడేలా ప్రభుత్వ చర్యలున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం బలహీన వర్గాలు విడిపోతే పడిపోతారు

### - మత్తే బాబి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ప్రజాభూమి ఏలూరు



ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజన్ మిశ్రా ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ శుక్రవారం ఉదయం 1 గంటకు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని గోదావరి మీటింగ్ హాలులో వర్గీకరణకు, క్రిమిలేయర్కు వ్యతిరేకంగా భారతరత్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ) తరపున మత్తే బాబి - ఆర్పీఐ(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినతిపత్రం అందజేశారు.

## ఎస్సీ వర్గీకరణపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించుకోవాలి

### మందకృష్ణ మాదిగ స్వార్ధ ప్రయోజనాలు విడనాడాలిమత్తే కుమార్ - బహుజన సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్లడి

ప్రజాభూమి ఏలూరు



ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజన్ మిశ్రా ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ శుక్రవారం ఉదయం 1 గంటకు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని గోదావరి మీటింగ్ హాలులో వర్గీకరణకు, క్రిమిలేయర్కు వ్యతిరేకంగా బహుజన సేన ఆర్గనైజేషన్ తరపున మత్తే కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బహుజన సేన, నాయకులు నున్న నరేంద్ర తదితరులు వినతిపత్రం అందజేశారు.

## అంగన్వాడి విద్యార్థులకు కానుకలు అందించిన "ఆత్మబంధువులం" సంస్థ.

ప్రజాభూమి, బుట్టాయగూడెం






అంగన్వాడి విద్యార్థులకు తాడేపల్లిగూడెంకు చెందిన ఆత్మబంధువులం సంస్థ వివిధ కానుకలను అందించింది. మండలంలోని రెడ్డి గణపవరం సమీపంలో ఉన్న పల్లపూరు నిర్వాసితుల కాలనీ వద్ద ఆత్మబంధువుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు చేతుల మీదుగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ఆదివాసి అంగన్వాడీ కేంద్రాలకు చెందిన 200 మంది అంగన్వాడి విద్యార్థులకు భోజనం ప్లేటు, గ్లాసు, దుప్పటి, పలక, సబ్బులు, చాపలు అందించారు. ఈ సందర్భంగా కరాటం రాంబాబు మాట్లాడుతూ ఆత్మబంధువులం సంస్థ చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. మైదాన ప్రాంతంకు చెందిన సేవా సంస్థ అయినప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు విలువైన సేవలు అందించడం పట్ల అభినందనలు తెలిపారు. పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఆదివాసి అంగన్వాడి విద్యార్థుల సమస్యలను గుర్తించి, ఆత్మబంధువులం సంస్థ విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం అభినందనీయం అన్నారు. అంగన్వాడి విద్యార్థులు సౌకర్యవంతంగా విద్యను అభ్యసించడానికి అందించిన కానుకలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఆత్మ బంధువుల సంస్థ ద్వారా ఆదివాసీలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఆత్మ బంధువులం సంస్థ చేసిన సేవా కార్యక్రమాల స్ఫూర్తితో చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలను చేస్తామని ప్రకటించారు. జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ ఆత్మ బంధువులం సంస్థ అంగన్వాడి విద్యార్థులకు అందించిన సేవను అభినందించారు. సంస్థ సేవలు మరింత విస్తృతి పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మబంధువులం సంస్థ ఫౌండర్ సీతాల ఉషాకిరణ్, డాక్టర్ శృతి ( హైదరాబాద్ ),జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ, మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, ఆకుల రాజేష్, గణేష్, విజయ్,కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల బాదుడుపై చింతలపూడి లో వైయస్ఆర్ సీపీ పోరుబాట.

ప్రజా భూమి, చింతలపూడి




నారా చంద్రబాబు నాయుడు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలంటూ చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కన్వీనర్ కంభం విజయ రాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు ఆధ్వర్యంలో భారీ మోటారు సైకిల్ నిరసన ర్యాలీనిర్వహించారు.కార్యక్రమంలో ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కీసరి సరిత విజయభాస్కరరెడ్డి, నాలుగు మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు



ఏలూరు స్థానిక రామచంద్రరావు పేటలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సప్తహాల ప్రారంభోత్సవం సందర్భంగా స్వామి వారి రథోత్సవం ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య(చంటి) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండి వారు ఏదైతే కోరికలు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు పెద్దబాబు ,ఏలూరు మాజీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, టీడీపీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## అమిత్ షా రాజీనామా కోరుతూ ఈ నెల 30న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజాభూమి,వి.ఆర్.పురం.




భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో అవమానకరమైన వాక్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా కోరుతూ, దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు డిసెంబర్ 30వ తేదీన జరుగుతున్నాయని, అందులో భాగంగా వి.ఆర్ పురం మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు కోరారు. ఈ సందర్భంగా స్థానిక రేఖపల్లిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పంకు.సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, పెద, బడుగు బలహీనవర్గాలకు ఆశాజ్యోతి, గొప్ప మేధావి అయిన అంబేద్కర్ ను ఎగతాళి చేస్తూ అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ గా మారిందని, ఆ జపం ఏదో దేవుని తలుసుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ, అత్యంత అభ్యంతరకరమైన వాక్యలను కేంద్ర మంత్రి అమిత్ షా చేయడం దురదృష్టకరమని అన్నారు. అమిత్ షాను ప్రధాని మోడీ వెనకేసుకు రావడం దారుణం అన్నారు. సోమవారం నాడు దేశవ్యాప్తంగా అమిత్ షా రాజీనామాను కోరుతూ నిరసన కార్యక్రమాలు జరుగు తున్న నేపథ్యంలో విఆర్ పురం మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమంలో అన్ని తరగతులు అన్ని వర్గాల సామాజిక ప్రజాతంత్ర వాదులందరూ కార్యక్రమానికి మద్దతునిచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఎంపీపీ శ్రీమతి కారం లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, మండల కమిటీ నాయకులు పోడియం శ్రీరామ్ మూర్తి, పంకు సత్తిబాబు, గుండుపూడి లక్ష్మణరావు, వడ్లాది రమేష్, కమ్మసిచ్చు సత్య నారాయణ, సిరపు తాతబాబు, తుర్రం.బాబూరావు, తొడం.రాజు, కారం.సత్తిబాబు పాల్గొన్నారు.

## కార్పొరేట్ వైద్యం - కూటమి లక్ష్యం.. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే నియోజకవర్గం లో ఇప్పటివరకు 5సార్లు మొత్తం 90 లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, ఎల్వోసీలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 9 మందికి 11 లక్షల 75వేల రూపాయల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్వోసీలను ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. దానిలో భాగంగానే అత్యాధునిక వైద్య సేవలు, చికిత్సలను అందించేందుకు ఎన్టీఆర్ వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆ సేవల పరిధిలోకి రాని వైద్యసేవలను కూడా పేదలకు అందించేందుకు ఆలోచన చేసి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అటువంటి వారికి సాయం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఏలూరు నియోజక వర్గంలో 90 లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, ఎల్వోసీలను అర్హులకు అందజేసినట్లు ఎమ్మెల్యే చంటి తెలిపారు. ఇందుకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లారిశెట్టి ప్రభాకర్‌రావు, వన్నెంరెడ్డి నాగ వెంకట జ్ఞాన సరస్వతి, గోవాడ నరస వేణి, మిత్తిరెడ్డి సత్యవతి, పట్టపు దుర్గమ్మ, పాలేటి చంద్రగుప్త, మద్దుల దుర్గావరలక్ష్మిలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, పంచాదుల హేమంత్, దాలి బంగారమ్మ లకు ఎల్వోసీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కార్యదర్శి రెడ్డి నాగరాజు, టిడిపి నాయకులు పూజారి నిరంజన్, మారం అను, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీలో విస్తృతమైన దాడులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ విస్తృతమైన దాడులు నిర్వహిస్తున్నట్లు సీఐ కే శీను బాబు చెప్పారు.

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఏలూరు మరియు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఏలూరు మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు, ఏలూరు జిల్లా వార్ల సంయుక్త ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు ఆధ్వర్యంలో జీలుగు మిల్లి మండలం జీలుగుమిల్లి గ్రామంలో సుంకం చెల్లించని తెలంగాణ రాష్ట్రానికి చెందిన 150 మద్యం సీసాలను ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకొని జంగారెడ్డిగూడెం మండలం ఏ . పోలవరం గ్రామానికి చెందిన వేముల నరసింహారావు మీద కేసు నమోదు చేసినమని తదుపరి జీలుగుమిల్లి మండలం దర్భ గూడెం గ్రామంలో సుంకం చెల్లించని తెలంగాణ రాష్ట్రానికి చెందిన 100 మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని జక్కుల రవి మీద కేసు నమోదు చేసినామని చెప్పారు. కేసు నమోదు చేశామని తెలిపారు. వ్యక్తులను రిమాండ్ కు తరలించామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు తెలియజేశారు. జంగారెడ్డిగూడెం ,జీలుగుమిల్లి కుక్కునూరు వేలేరుపాడు మండలాలలో అక్రమ మద్యం నిల్వలు మరియు అమ్మకాలు ఉన్నా గాని బెల్లపు ఊటలు గాని సారా తయారీ కేంద్రాలు గాని మరియు సారాయి అమ్మకాలు జరుగుతున్న గాని ఎవరైనా మాకు సమాచారం అందించినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే శీను బాబు తెలియపరిచినారు. ఈ దాడులలో ఎస్ఐలు జి వెంకటలక్ష్మి ఎస్ఎన్ఎస్ సుబ్రమణ్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది..

### ఆర్టీసి విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు వెల్లడి..

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు




ఏపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ ఏలూరు వారి 2 వ మహాసభ..ఏలూరు రెవిన్యూభవన్ లో జరిగిన ఏలూరు జిల్లా ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం ఇ.యు జోనల్ అధ్యక్షులు యం.యస్.రావు అధ్యక్షతన,జిల్లా కార్యదర్శి బి.రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పాల్గొ న్నారు.. ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన వెల్లడిం చారు.. అనంతరం రెడ్డి అప్పల నాయుడు సమక్షంలో ఇ.యు ఏలూరు జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక య్యారు.. జిల్లా జిల్లా అధ్యక్షులుగా కె.వి. రాఘవులు, వర్కింగు ప్రెసిడెంటు గా బి.వి. యస్.యస్. రంగనాయకులు, జిల్లా కార్యదర్శి గా బొల్లునేని రాంబాబు, కోశాధికారిగా జి.భాస్కరరావు వీరితో పాటు మరో ఐదుగురు సభ్యులను జిల్లాకమిటి లోకి ఎంపికచేసారు.. నూతనంగా ఎన్నికైన వారికి జోనల్ చైర్మన్ అభినందనలు తెలియజేశారు.. ఈసమావేశం లో ఇ.యు జోనల్/జిల్లాకమిటి జిల్లా లకు సంబం ధించి మూడూ డిపోలలో ఉన్న అధ్యక్ష, కార్యదర్శులు డిపో/గ్యారేజ్ కమిటీ సభ్యులు,మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో ఇ.యు శ్రేణులు పాల్గొన్నారు..

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాం.....

### సిపిఐ పార్టీ కార్యాలయం కూల్చివేతపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాభూమి,బుట్టాయగూడెం






బుట్టాయిగూడెంలో పార్టీ శతజయంతోత్సవాల సందర్భంగా నిర్మించి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయాన్ని రెవెన్యూ అధికారులు కూల్చివేయడంపై సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. బుట్టాయగూడెంలో సిపిఐ పార్టీ కార్యాలయం కూల్చివేత సంఘటనతో గురువారం సాయంత్రం నుండి గ్రామంలో తీవ్ర ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో 144 సెక్షన్ విధించడంతో, ఎక్కడ చూసినా పోలీసులు మొహరించి, శాంతి భద్రతలను కాపాడారు. కాగా శుక్రవారం ఉదయం సిపిఐ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుట్టాయి గూడెం చేరుకు న్నారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో బృందం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, కూల్చివేసిన పార్టీకార్యాలయాన్ని పరిశీలించి, అక్కడే సిపిఐ పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. అక్కడ నుండి ర్యాలీగా నెహ్రూ బొమ్మ సెంటర్ చేరుకుని, భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి పార్టీ కార్యాలయాన్ని కూల్చడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఉత్సాహంగా సిపిఐ పార్టీ శతజయం తోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో ఇక్కడ పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. కొత్త జిల్లాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేసిన సందర్భంలో ఇక్కడ ఎమ్మార్వో, పోలీసుల తీరు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేదిలా ఉందని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో భూముల అక్రమణల జాబితా ఇస్తాం, అన్నింటిపై కూల్చివేత చర్యలు చేపడతారా.. అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి చేతగాని ప్రభుత్వాన్ని కలిసి పోరాడమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవక ముందే పార్టీల కార్యాలయాలను కూలగొట్టటం ఘోరం అన్నారు. న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని హెచ్చరించారు. సిపిఐరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ సిపిఐ పార్టీ కార్యాలయాలు పేద ప్రజల పోరాటాలకు కేంద్రాలని అన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ కార్యాలయాలే ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా ఉంటున్నాయని గుర్తు చేశారు. బుట్టాయిగూడెంలో పార్టీ కార్యాలయం స్థలంలోనేగతంలో సోదెం వెంకటేశ్వరరావు పార్టీ శాసనసభ్యునిగా పోటీ చేసినప్పుడు ఇక్కడే ఎన్నికల కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని, ఆనాడు సోడే రామయ్యఇదే స్థానంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేయలేదా అని ప్రశ్నించారు. ఇదే వేదికపై నుండి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పునూరి హేమ శంకర్, నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య తదితరులు ప్రసంగించి పార్టీ కార్యాలయం కూల్చివేత పై తమ నిరసన గళం వినిపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యుడు పిట్టా వీరయ్య, మండల కన్వీనర్ చోడేం దుర్గ, బి కే ఎం యు రాష్ట్ర కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, బేతి కిషోర్, వివిధ మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

ప్రజా భూమి, కామవరపుకోట





ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు కు చెందిన 10 వ తరగతి విద్యార్థిని కొప్పర్తి సూర్య తేజ తెలుగు ఉపాధ్యాయులు బిరుదుగడ్డ నాగేశ్వరరావు శిక్షణలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి యొక్క చిత్ర పఠాన్ని రావి ఆకుపై గీసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా స్పోర్ట్స్ ట్రైనింగ్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ మన మాజీ ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ (26 సెప్టెంబర్ 1932 – 26 డిసెంబర్ 2024) గారు ఒక భారతీయ రాజకీయవేత్త, ఆర్థికవేత్త, విద్యావేత్త మరియు బ్యూరోక్రాట్, అతను 2004 నుండి 2014 వరకు భారతదేశానికి 13వ ప్రధానమంత్రిగా పని చేశారు. ఆ తర్వాత అత్యధిక కాలం పనిచేసిన నాల్గవ ప్రధానమంత్రి. ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు నల్ల మోతుల సత్య నారాయణ, రాములు, ప్రసాద్, బాలాచలం,దేవప్రియ, చైతన్య, విజయకుమారి, శారద, ప్రియాంక, గీతా దేవి,రాజశ్రీ,బాలాజీ, రాధాకృష్ణ మన్మోహన్ సింగ్ గారి చిత్ర పఠానికి ఘన నివాళులు అర్పించారు.

## త్వరలో బి జె పీ కి కొత్తఅధ్యక్షుడి ఎంపిక

### బిజెపి పార్టీ మండల సమావేశం లో తీర్మానం

ప్రజాభూమి, వేలేరుపాడు




వేలేరుపాడు మండలం లో శుక్రవారం బిజెపి పార్టీ మండల సమావేశం మేడేపల్లి గ్రామములో మండల అధ్యక్షులు ములకలపల్లి. నరసింహారావు అధ్యక్షణ జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యంగా ఎన్నికల రిటర్నిగ్ అధికారి జిల్లా కార్యదర్శి జట్లా.రాంబాబు పాల్గొవటం జరిగినది.ఈ కార్యక్రమం లో బి జె పి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి, ఒలేటి నాగదుర్గ (బాలకృష్ణ) మండల అధ్యక్షులు,నాయకులు కలిసి 14, బూత్ కమిటీలు ఎన్నికల అధికారి జట్లా. రాంబాబు కు అందజేయటం జరిగినది. త్వరలో మండల కమిటీ,నూతన మండల అధ్యక్షుడును ఎన్నోకోవటం జరుగుతుంది అని అలాగే బిజెపి పార్టీ బలోపేతం గురించి పలు అంశాలు గురించి చర్చించుకోవటం జరిగినది. ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొవటం జరిగినది.

ప్రజాభూమి


## గండేపల్లి లో ఘనంగా కిషోర్ వికాసం కార్యక్రమం

ప్రజా భూమి గండేపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కిషోర్ వికాసం అనే కార్యక్రమాన్ని గండేపల్లి శ్రీ శక్తి భవన్ కార్యాలయంలో ఐసిడిఎస్ .సిడిపిఒ ఎం పూర్ణిమ అధ్యక్షతన కిషోర్ వికాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా గండేపల్లి మండల అభివృద్ధి అధికారిని నాతి బుజ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనర్ బాలికల పై వేధింపులు జరుగుతున్నా యని వారికోసం ఫోక్సో చట్టం ఉన్నది చట్టప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుంది బాల్య వివాహాలు నిర్మూలన మనందరి బాధ్యత ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలు నిర్మూలించడానికి కృషి చెయ్యాలి అమ్మాయి వయసు 18 సంవత్సరాలు అబ్బాయిల వయసు 21 సంవత్సరం నిండ కుండా వివాహాలు చేయరాదని అలా చేసిన వారిపై చర్యలు ఉంటాయని కాంగ్రెస్ బాల్యవివాహాలకు వెళ్లిన వారిపై కూడా చర్యలు ఉంటాయని అన్నారు. గండేపల్లి పి హెచ్ సి డాక్టర్ నరేన్ మాట్లాడుతూ బాలికలకు పౌష్టికాహారం తీసుకోవాలని బాల్య వివాహాలు జరపడం వలన మహిళలు బాగా బలహీన పడతారని చిన్న వయసులో వివాహాలు జరిపించవద్దని అన్నారు. పి ఓ ఐ సి శ్రీనివాస్ మాట్లాడుతూ నైపుణ్యం ఉపాధి ఆత్మరక్షణ మానవ అక్రమ రవాణా బాల్యవివాహములు అరికట్టుట వ్యక్తిగత ఋతుస్రావ పరిశుభ్రత లైంగిక వేధింపుల నుండి ఎలా రక్షించుకోవాలి అనే అంశములపై శిక్షణ ఇచ్చినారు. ప్రొడక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ చైల్డ్ లైన్ ఆఫీసర్ శ్రీనివాస్ ఎంఈఓ 2 కె వెంకటరెడ్డి వెలుగు ఏపీఎం సన్యాసిరావు వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ లు కిషోర్ వికాసం పై ఉపాధ్యాయులకు అంగన్వాడి కార్యకర్తలకు ఏఎన్ఎం పంచాయతీ కార్యదర్శులు వెలుగు సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరిని మెమొంటో సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు.

## ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను మర్యాద పూర్వకంగా కలసిన పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కర రావు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభను పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల్లో జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని, పిఠాపురం, పెద్దాపురం, రాజానగరం, అనపర్తి, నియోజకవర్గాలకు సంబంధించి పుష్కర ఎత్తిపోతల పథకం సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం అనంతరం డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ ని ఎన్నుకోవడం తదుపరి వారంతా పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా నన్ను ఎన్నుకోవడంతో ఈ నియోజకవర్గాల సంబంధించిన శాసనసభ్యులందరినీ మర్యాదపూర్వకంగా కలుస్తూ వస్తున్నానని అందులో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే సత్య ప్రభ ని కూడా కలవడం జరిగిందని వీరందరి సహకారంతో పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సకాలంలో నీరందించే విధంగా పుష్కరకాలంలో ఆధునికరణ కోసం కృషి చేస్తానని తెలిపారు . ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, భూపాలపట్నం ప్రసాద్, కింగం రమణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ విభాగం జిల్లా అధ్యక్షులు కన్నబాబు సోదరుడు కుమార్తె వివాహం కృష్ణుని పాలెం లో ఘనంగా జరిగింది. ఈ పరిశుద్ధ వివాహ మహోత్సవానికి హాజరైన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ , కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గారు నూతన వధూవరులు ఆశీర్వదించి దీవెనలు అందించారు.

## జగ్గంపేటలో వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమం

ప్రజా భూమి జగ్గంపేట



మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామంలో వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ తోట నరసింహం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత దేశం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. అనంతరం జగ్గంపేట శివారు కోనేటి దగ్గర నుంచి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ డి ఇ కి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ తమ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్వామి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని , కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అబద్ధపు వాగ్దానాలపై ప్రజలు పూర్తిగా నష్టపోతున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా విద్యుత్ చార్జి బిల్లులపై ఎటువంటి అదనపు చార్జీలు పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు పేద ప్రజలపై పూర్తి భారం మోపుతున్నారన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు తోట రాంజీ , నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు. ఎంపీపీలు. ఎంపీటీసీలు. సర్పంచులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## ఆదిత్య యూనివర్సిటీ లో వర్క్ షాప్

ప్రజా భూమి గండేపల్లి.

ఆదిత్య యూనివర్శిటీ, సూరంపాలెం, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో మిస్టర్ కె. చంద్రశేఖర్, మిస్సెస్ శ్రీ లలిత మరియు సిబ్బంది "సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్ బిల్డింగ్" (సి ఈ ఎం ఎస్) ద్వారా విద్యార్థులకు, విభాగాధిపతి డాక్టర్. వి.శ్రీనివాసరావు ప్రసంగించారు. టెక్నలాజికల్ ఇండస్ట్రియల్ ఎలక్ట్రికల్ సిస్టం ఆన్ ఇంటిగ్రేటెడ్ సిస్టం అనే అంశం పై ఈ రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఆటోమేషన్ అండ్ "ఇ – ప్లాన్ సాఫ్ట్వేర్" వాటి ఉపయోగాల గురుంచి విశ్లేషించారు. ఈ సందర్భంగా ఇ.ఇ.ఇ విభాగాధిపతి డాక్టర్ వి .శ్రీనివాస రావు అతిథి వక్తని పరిచయం చేస్తూ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రొ.వైస్ ఛాన్సలర్ డాక్టర్. ఎన్.సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రొ. వైస్ ఛాన్సలర్ డాక్టర్. యమ్.శ్రీనివాస రెడ్డి మరియు నాల్గవ సంవత్సరపు విద్యార్థులు హాజరయ్యారు.






## విద్యుత్ బిల్లులు పెంపు తక్షణమేఉపసంహారంచుకోవాలి డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జిల్లా వైయసార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించి భారీ ర్యాలీతో స్థానిక రామారావు పేట సెక్షన్ 4 విద్యుత్ సబ్ స్టేషన్ను ముట్టడిం చారు. ఈ సందర్భంగా డివిజన్ ఎలక్ట్రీకల్ సూపరింటేండెంట్ ఇంజనీర్ కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు రేట్లు పెంచమని చెప్పి నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు పెంచడం ఏంటని ప్రశ్నించారు. తమ నాయకుడు జగన్మోహన్రెడ్డి ముఖ్య మంత్రి గా ఉన్న సమయంలో 9 గంటలు నిర్వీరామంగా ఎక్కడా కరెంట్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పేది ఒకటైతే చేసేది మరొకటి అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారం చెజిక్కించుకుని కేవలం తాను, తన మనుస్యులు బాగుకోసం ఎటువంటి కుట్రకైనా సిద్ధం అవుతారని దీనిలో భాగంగా అమరావతి నిర్మాణం పనులు చేపట్టుతున్నారని ఆరోపించారు. భవిష్యత్ పై చంద్రబాబు, ఆయన మనుష్యులు క్లారిటిగా ఉన్నారని ఎటువచ్చిన ప్రజలకే బాబు పాలన పై క్లారిటి లేదని ఏద్దెవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు.నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం జీడిపిక్కల కార్మికుల విషయం లో వెంటనే స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### సిఐటియు జిల్లా అధ్యక్షుడుదువ్వా శేషుబాబ్జీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం చిన్నింపేట వద్ద గల జీడిపిక్కల కార్మికులు ధర్నా శుక్రవారానికి 42వ రోజుకు చేరుకుంది. ఈ ధర్నా శిబిరం వద్దకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిపిక్కల యజమాన్యం కార్మికులకు న్యాయం చేయకపోతే ప్రభుత్వం చూస్తూ ఉండడం సరికాదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు .కార్మికులు కోరేది వాళ్లకు ఉపాధి అని ఉపాధి కాపాడితే వాళ్ల జీవనం కొనసాగుతుందని వాళ్ళు అడిగేది కేవలం అదేనని అన్నారు. ప్రభుత్వం యాజమాన్యానికి అనేక రాయితీలు ఇచ్చి కంపెనీలు నడిపించడం జరుగుతుందని అవసరమైతే యాజమాన్యం తో చర్చించి పరిశ్రమను తెరిపించే 409మందికి ఉపాధి కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. పరిశ్రమలు మూసుకుంటూ పోతే కార్మికులు ఎలా బ్రతకాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం పై వత్తిడి తీసుకొచ్చి కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు .కార్మికులు ఐక్యతతో ఉద్యమించాలని అప్పుడు మాత్రమే ఏ యాజమాన్యమైన దిగి వస్తుందని ఈ సందర్భంగా కార్మికులకు సూచించారు. యాజమాన్యం ఇతర వ్యక్తులు ఆపోహాలను ఉద్యమన్ని విచ్చినం చేయాలని చూస్తారని కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు .అప్పుడు మాత్రమే కార్మికులు న్యాయం జరుగుతుందని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, సిపిఎం ఏలేశ్వరం మండల నాయకులు పాకలపాటి సోమరాజు కార్మికుల ఎ.వీరబాబు, కె.చక్రధర్, గోవిందు,ధర్మజీ,లోవరాజు, అన్నపూర్ణ, వరలక్ష్మి,సత్య,చంటి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా విద్యుత్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఏలేశ్వరం వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**కిర్లంపూడి చేరుకున్న వైసిపి శ్రేణులు**

**ప్రత్తిపాడులో నిరసన తెలిపిన వైసిపి నాయకులు కార్యకర్తలు.**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలలోనే విద్యుత్ చార్జీలు భారీగా పెంచినందుకు నిరసన తెలిపేందుకు భారీ స్థాయిలో బదిరెడ్డి గోవింద్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహిస్తూ కిర్లంపూడి లోని ముద్రగడ పద్మనాభం రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ నుండి విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకుముద్రగడ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమానికి ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు బదిరెడ్డి గోవింద్ బాబు నివాసం నుండి చేపట్టిన ఈ ర్యాలీని ఏలేశ్వరం పట్టణ వై సి పి అధ్యక్షులు శిడగం వెంకటేశ్వర రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కిర్లంపూడి లోని ముద్రగడ పద్మభ రెడ్డి నివాసం కి చేరుకున్న పార్టీ శ్రేణులు ప్రత్తిపాడు లో జరిగిన విద్యుత్ నిరసన కార్యక్రమంలో పాల్గొని నిరసన కార్యక్రమం పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వన వీర్రాజు సఖిరెడ్డి బుజ్జి, రాచర్ల రమేష్,గొంతిరెడ్డి సతీష్, బుద్ధగణేష్,ఈపి రాము,శేఖర్ గోవింద్ అభిమానులు పాల్గొన్నారు.



## ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడాపోటీల్లో 21 పతకాలతో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి గండేపల్లి.



ఇటీవల కాకినాడ మరియు బొమ్మూరు పాలిటెక్నిక్ కళాశాలల్లో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా పోటీలలో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు పథకాలు సాధించినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన కె సాంబశివరావు, డిస్కస్ త్రో మరియు షాట్ పుట్ విభాగంలో గోల్డ్ మెడల్, పి శ్రీగుప్తా 100 మీ విభాగం లో గోల్డ్, 200 మీ పరుగు పందెం విభాగం లో సిల్వర్, ఏ శివ శంకర్ 1500 మీ విభాగం లో సిల్వర్, 800 మీ విభాగం లో బ్రాంజ్, జి అవినాష్ కుమార్ 200 మీ, 400 మీ పరుగు పందెం విభాగం లో గోల్డ్, కె వెంకట్ తేజ ట్రిపుల్ జంప్ విభాగంలో సిల్వర్ ఎస్ సతిహా చదరంగంలో గోల్డ్, వి సాయి కృష్ణ తులసి షాట్ పుట్, డిస్కస్ త్రో లో గోల్డ్, ఎల్ సాయి సత్య జ్యోతి షాట్ పుట్ లో సిల్వర్ మెడల్ సాధించారని తెలియజేసారు. దీనితో పాటుగా జి అవినాష్ కు ఇండివిద్యుల్ ఛాంపియన్ షిప్, ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలకు ఓవరాల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ లభించిందని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారికీ తర్ఫీదు ఇచ్చిన ఫీజికల్ డైరెక్టర్ చి మురళి మోహన్, కె శేఖర్ రెడ్డి లను అయన అభినందించారు. ఈ సమావేశంలో ఆదిత్య కళాశాలల ప్రిన్సిపాల్ ఎస్ టి వి ఎస్ కుమార్, డీన్ ఎ వి మాధవరావు, అసోసియేట్ డీన్ పి శ్రీనివాస్, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఇర్రిపాకగ్రామపంచాయతీకి నూతన ట్రాక్టర్ ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛభారత్ నిధుల నుండి నూతన ట్రాక్టర్ మంజూరు అయిందని ఈ ట్రాక్టర్ ను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కొబ్బరికాయలు కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామాల పరిశుభ్రత కోసం స్వచ్ఛభారత్ నిధులు ద్వారా అందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సంకల్పంతో గ్రామాలు పరి శుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని అందులో భాగంగా ఇర్రిపాక పంచాయతీకి నూతన ట్రాక్టర్ మంజూరు అయిందని పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, బుర్రి సత్తిబాబు, పంతం సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు యల్లపు దొరబాబు, జగ్గంపేట ఎమ్మార్వో సురేష్, ఈవో పి ఆర్ డి భాస్కరరావు, జేఈ నారాయణ, జగ్గంపేట గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజన్ రాజు (చిరంజీవి రాజు) రామవరం సెక్రటరీ జి శివ తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో రాజ్య సభ సభ్యుడు సాన సతీష్ ఫ్లెక్సీను తొలగించాలని జనసేన నాయకులు

**పిఠాపురంలో జనసేన నాయకులు -మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై బైటాయింపు**

**-రెండు గంటలసేపు ట్రాఫిక్ జామ్ -భారీ వాహనాలు సైతం ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.**

**-పిఠాపురం జనసేన అడ్డా ఈ -అడ్డాలో టిడిపి ఫ్లెక్సీ ఎక్కడా కనిపించకూడదు ఈ అడ్డాలో పవన్ కళ్యాణ్ ఫ్లెక్స్ మాత్రమే కనిపించాలి అంటూ జనసేన కార్యకర్తలు ఆందోళన**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో పురపాలక సంఘం ఎదురుగా రోడ్డుపై బైఠాయించి జనసేన నాయకులు కార్యకర్తలు ఆందోళన చేశారు. కూటమి ప్రభుత్వంలో ఉంటూ ఇలాగ ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని పలువురు ఆరోపిస్తున్నారు . రెండు గంటలసేపు ట్రాఫిక్ జామ్ అవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇదేవిధంగా జనసేన కార్యకర్తలు పిఠాపురంలోని కూటమి ప్రభుత్వంలో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ నెగ్గించుకోవడం జరిగింది పవన్ కళ్యాణ్ కి సంబంధించి పిఠాపురంలోని ఫ్లెక్స్ లు ఉండాలి తప్ప టిడిపి నాయకులు ఫ్లెక్స్ లో ఉండకూడదు అని . రెండు గంటలసేపు నినాదాలు చేస్తూ ధర్నాకు దిగిన జనసేన నాయకులు కార్యకర్తలు ఇదేవిధంగా మున్సిపాలిటీకి సంబంధించి గవర్నమెంట్ ఆదేశాల ప్రకారం 24 గంటల్లో ఫ్లెక్సీలు తొలగించాలని మున్సిపాలిటీ అధికారులకు గవర్నమెంట్ ఆర్డర్ రావడంతో కొన్ని ఫ్లెక్సీలు తొలగించడం జరిగింది.. పిఠాపురం ఎమ్మెల్యే జనసేన పార్టీకి సంబంధించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గ అడ్డా కాబట్టి పిఠాపురంలోని పవన్ కళ్యాణ్ ఫ్లెక్సే ఉండాలి తప్ప మిగతావారి సంబంధించి ఫ్లెక్సీలు ఉండకూడదు తీసేయండి అని జనసేన నాయకులు కార్యకర్తలు అనటం చాలా విడ్డూరంగా వుంది. పిఠాపురంలోని జనసేన అడ్డాలో టిడిపికి చోటు లేదు ఇది జనసేన పార్టీకి సంబంధించిన పిఠాపురం గడ్డ పిఠాపురం నియోజకవర్గం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అడ్డ అంటూ జనసేన కార్యకర్తలు ఆరోపించారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులపై దురుసుగా ప్రవర్తించిన కార్యకర్తలు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిపై జనసేన కార్యకర్తలు దూకుడుగా వెళ్లి కొట్టే అంత దురుసుగా ప్రవర్తించిన తీరు సిగ్గుచేటు అని పలువురు ఆరోపించారు కూటమి ప్రభుత్వంలో ఉండి ఇలా చేయడం దారుణం అని పలువురు ఆరోపించారు. పిఠాపురంలోని జనసైనికులు ధర్నా పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి మారెడ్డి శ్రీనివాసు ఎక్కడున్నారు ఏం చేస్తున్నారు. ఇలాంటివి కూటమి ప్రభుత్వంలో చోటు లేదు ఇలాంటి వాళ్ళని ఎందుకు వెనకేసుకొస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది జనసేన పార్టీ కి సంబంధించి తెలియకుండగా జరుగుతుందా తెలిసి జరుగుతుందా అనేది ఒక క్యూస్షన్ మార్క్ గా ఉంది మున్సిపల్ ఆఫీస్ లో అధికారులపై దురుసుగా ప్రవర్తించి, ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన జనసైనికులు పైన తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

ప్రజాభూమి


### అన్నా వెంకట రాంబాబు ఆధ్వర్యంలో
## కరెంట్ చార్జీలు తగ్గించాలంటూ వైసిపి నిరసన ర్యాలీ




ప్రజా భూమి మార్కాపురం

మార్కాపురం పట్టణం వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణం లోని తర్లుపాడు రోడ్డులో గల డీ.ఈ.ఈ కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలంటూ మార్కాపురం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి నిరసనగా చేసిన మార్కాపురం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త అన్న వెంకట రాంబాబు,మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డినిరసన ర్యాలీ నిర్వహించారుఅనంతరం డి.ఈ.ఈ వారికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్ర మంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, జంకే వెంకటరెడ్డి, మున్సిపల్.చైర్మన బాల మురళీకృష్ణ, కౌన్సిలర్లు షేక్ ఇస్మాయిల్ మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ గౌస్ మొహిద్దిన్ వైసీపీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతలకృష్ణ సంతాపం

ప్రజాభూమిమార్కాపురం



ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.అధ్యాపకుడిగా ఆర్బీఐ గవర్నర్గా. ఆర్థిక సలహాదారుగారాజ్యసభ సభ్యుడిగా.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా.భారతదేశ ప్రధాన మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎన్నో పదవులు చేపట్టి ప్రజోపకార కార్యక్రమాలు నిర్వహించారన్నారు. మన్మోహన్ గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త అని వ్యాఖ్యానించిన బొంతల ఆయన ప్రజలకు మంచి చేయడానికి ప్రయత్నం చేసినప్పటికీ ఆనాడు కొందరు కాంగ్రెస్ నాయకులు సహకరించకపోవడం దురదృష్టకరం అన్నారు. పెద్దపెద్ద ప్రసంగాలు చేయకుండా మితంగా స్పందించాలనే మార్గాన్ని మన్మోహన్ ఎంచుకున్నారని వారి మార్గాన్నికొందరు అనుసరిస్తున్నారన్నారు. ఏడుగురు ప్రధాన మంత్రులతో కలిసి పనిచేసిన అనుభవం మన్మోహన్ ది అని..ఈ సందర్భంగా ఆయనకు తన నివాళులు అన్నారు బొంతల ఆయన అనారోగ్యం కారణంగా మన్మోహన్ సింగ్ గురువారం కన్నుమూసిన విషయం తెలిసిన వెంటనే నేను దిగ్భంతి చెందానని ఆయన అన్నారు

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరశ్రాయులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని చలి అధికంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వృద్ధులతో పాటు చిన్న పిల్లలు ఆస్మా వ్యాధిగ్రస్తులు ఇబ్బందులకు గురికావడంతో వైద్యుల సలహాలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నిరశ్రాయులకు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ 60 మందికి పైగా నిరశ్రాయులకు , వృద్ధులకు , వికలాంగులకు యాచకులకుదుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేనివెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ దుపట్లు పంపిణీ చేయడం తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు అలాగే అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న వివిధసేవా కార్యక్రమాలను సోషల్ మీడియాలో చూసిన బళ్లారి నుంచి బిఎస్.ఎన్.ఎల్ ఉద్యోగులు పి.విప్రసాదరావు మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారే స్వయంగా 30 దుప్పట్లు కొనుగోలు చేసి గిద్దలూరు కి కొరియర్ ద్వారా పంపించి ఉన్నారు , అలాగే ప్రజా సంకల్పవేదిక రాష్ట్ర అధ్యక్షులు %డ% న్యాయవాది మధిర రంగసాయి రెడ్డి ఐదు దుప్పట్లకి ఆర్థిక సాయం చేశారు మరో 25 దుప్పట్లు అమ్మ ఫౌండేషన్ టీం సభ్యుల సహకారంతో కొనుగోలు చేసి మొత్తం 60 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈకార్యక్రమానికి సహకరించినటువంటి దాతలకు, అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వకంగాధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ అంకయ్య సెక్రటరీపందనభూపాల్ ,కోశాధికారి సుధాకర్ యాదవ్ , ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ సంఘ సేవకులు బిఎస్ నారాయణరెడ్డి, బోనేని అనిల్ కుమార్ నారాయణ , రంగస్వామి , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వైసిపికీ పార్టీకి గుంటక సుబ్బారెడ్డి రాజీనామా

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి తన వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రీడింగ్ రూం ఆడిటోరియంలో విలేకరుల సమావేశం నిర్వహించి తెలిపారు. ఈసందర్భంగామాట్లాడుతూ..1989 నుంచి 2009 వరకు టీటీడీలో తన రాజకీయ ప్రస్థానం కొనసాగిందని, 2009 లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కు ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తన తనయుడు మాజీ సీఎం వైయస్సార్ కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీలో చేరి ఇప్పటి వరకు కొనసాగానని ఇప్పుడు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తు ప్రణాళికను త్వరలో ప్రకటిస్తానని ఆయన తెలిపారు. వీరితో మాజీ వైస్ చైర్మన్ షెక్షావలి, డిష్ మల్లీలు పాల్గొన్నారు. వీరి చూపు టిడీపీ వైపు ఉన్నట్లు సమాచారం.

## మాజీ ప్రధాని మన్మోహన్ మరణం పట్ల డాక్టర్ ఏలూరి సంతాపం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారత మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మరణం పట్ల బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. ఏలూరి రామచంద్రారెడ్డి తన సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధ్యాపకుడిగా.. ఆర్బీఐ గవర్నర్గా.. ఆర్థిక సలహాదారుగా.. రాజ్యసభ సభ్యుడిగా.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా.. భారతదేశ ప్రధానమంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎన్నో పదవులు చేపట్టి ప్రజోపకార కార్యక్రమాలు నిర్వహించారన్నారు.. ఏడుగురు ప్రధాన మంత్రులతో కలిసి పనిచేసిన అనుభవం మన్మోహన్ ది అని.. ఈ సందర్భంగా ఆయనకు తన నివాళులు అన్నారు ఏలూరి. కాగా అనారోగ్యం కారణంగా మన్మోహన్ సింగ్ గురువారం కన్నుమూసిన విషయం తెలిసిందే.

## ప్రజలు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కొనకనమిట్ల మండలంలోని మునగపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూగత వైసిపి పాలనలో మద్యం మాఫియా తోప్రజల ఇల్లు ఒళ్ళు హుున%శీ% అయ్యాయని ఇసుక మాఫియా తో ప్రజలు సొంతింటి కలకు దూరమయ్యారని అదేవిధంగా రెవిన్యూ దొంగ టాంపరింగ్ లు దొంగ ఆన్లైన్లోతో ప్రజలను సొంత భూములు కూడా దూరం చేసిన పాపం వైసిపి నేతలదే అని ఇది ఆలోచించిన మీదట రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రి




నారా లోకేష్ బాబు ఆలోచించి భూ సమస్యలు పరిష్కరించ డానికి ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి అర్జీకిపరిష్కారం చూపిస్తామని అన్నారుఈ రోజున నంగనాచి వైసిపి నాయకులు విద్యుత్ ఛార్జీలు పెంచారని ధర్నాలు చేస్తున్నారని వైసిపి ప్రభుత్వం హయాంలో డిస్కములకు లక్ష 25 వేలకోట్లుఅప్పుగా చూపించారని,అదేవిధంగా వారి హయాంలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన పాపం వైసిపి ప్రభుత్వానిదే అని అదే రకంగా వైసిపి ప్రభుత్వ హయాంలో డిస్కములకు విద్యుత్ ఛార్జీలు పెంచాలని జీవో ఇచ్చారని ఆ జీవోను డిస్కములు ఇప్పుడు అమలు చేస్తున్నాయని వైసీపీ నాయకులకు ఎక్కడ సిగ్గు లేదని విషయం తెలుసుకోకుండా కొత్త ప్రభుత్వం వచ్చిన ఐదు నెలలకే రోడ్లెక్కి ధర్నాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ రెవెన్యూ సదస్సులో మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, మునగపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత శ్రామికులకు కరువు పని ద్వారా ఉపాధి కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ దే!

### మన్మోహనుడి మృతి కి సంతాపం తెలిపిన షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం భారతమాజీప్రధాని, తన సంస్కరణలతో దేశాన్నీ ముందుకు నడిపిన ధీరుడు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాదిమంది శ్రామికులకు ఉపాధి కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒక తెలిపారు.ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకే కాదు దేశంలోనీ 140 కోట్ల మంది ప్రజలకు



తీవ్ర లోటని సైదా అన్నారు. తన ఆర్థిక సంస్కరణ లతో దేశానికి దిక్సూచిలా దారి చూపినదార్శినికుడు మన్మోహ న్సింగ్ అని ఆయన కొనియాడారు. దేశంలోనే! మొట్ట మొదటి సారిగా మూడు కోట్ల మంది చిన్న ,సన్నకారు రైతులకు దాదాపు 72 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినఘనతమన్మోహన్ సింగ్ కి దక్కుతుందని ఆయన అన్నారు.ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఆధార్ కార్డ్, అనేక వినూత్నమైన దేశానికి ఉపయోగపడే మంచి చట్టాలను మంచి పథకాలను రూపకల్పనచేసిన ఘనత మన్మోహన్ సింగ్ కే! దక్కుతుంద ని ఆయన లేని లోటు తీర్చ లేనిదని సైదా అన్నారు, 33 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యునిగా పది సంవత్సరాలపాటు దేశ ప్రధాని, పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా , ఆర్బిఐ గవర్నర్గా అనేక బాధ్యతలు నిర్వహించి న దేశానికి వన్నె తెచ్చి న మహనీయుడు మన్మోహన్ సింగ్ అని ఆయన అన్నారు.

## అంగన్వాడి సెంటర్లు సొంత భవనాలల్లో నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి, కడప సిటీ:

శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డ్ మీటింగ్ హాల్ నందు జిల్లా కలె క్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్య క్షతన మహిళా, శశి సంక్షేమ శాఖ యొక్క సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ 13 ప్రాజెక్ట్ ల యొక్క పనితీరు గురించి సమీక్ష నిర్వహించడం జ రిగినది. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి యందు లబ్ధిదారుల కు శాఖ అందించే సేవలు గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. టి హెచ్ ఆర్ 100% లబ్ధిదారుడికి అందేటట్టుగా చూడాలని ఆదే శించడం అయినది.సొంత భవ నలకు స్థలాన్ని గుర్తించాలని తె లిపారు



వీలైనంత త్వరగా స్థ లాలను గుర్తించి అంగన్వాడి సెంటర్లు సొంత భవనాలల్లో నిర్వహించేటట్టుగా చూడాలని ఆదేశిం చడం అయినది. అంగ న్వాడి కేంద్రం యందు తల్లుల యొక్క కమిటీలను ఏర్పాటు చేసి చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే వారికి అప్పగించి ఆ పనిలను త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కడ జరుగుతున్నాయి, ఎక్కడ నమోదు అవుతున్నాయి,ఎక్కువ నమోదు అవుతున్న ప్రాంతాలను గు ర్తించి అక్కడ వాటి యొక్క పరిణామాలు గురించి అవగాహ న తెలపాలని సూచించిన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, జిల్లా చైల్డ్ ప్రొటెక్ష న్ అధికారి సుభాష్,13 ప్రాజెక్ట్ సిడిపిఓలు,డి సి పి యు ఇబ్బ %శీ%ది,వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది డివిసిసిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల బాదుడు పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట

### ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన , శాంతియుత ర్యాలీ
### కూటమి ప్రభుత్వం కుతంత్రాల ప్రభుత్వం
### విద్యుత్తుచార్జీలు తగ్గించాలని కోరుతూ
### విద్యుత్ కార్యాలయంలో డి ఈకి వినతి పత్రం

ప్రజాభూమి, పులివెందుల

విద్యుత్తు చార్జీల బాదుడుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట కార్యక్రమంకు పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పాల్గొ న్నారు. పోరుబాట కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి వెంకటేశ్వర స్వామి దేవస్థానం మీదుగా పాత ఆర్టిసి బస్టాండ్ చేరుకుని అక్కడినుండి అంబక పల్లె రోడ్డు లోని డి ఈ కార్యాలయానికి భారీ నిరసన శాంతియుత ర్యాలీని నిర్వహించారు. మీ ర్యాలీకి పులివెందుల నియోజకవర్గం లోని వైకాపా నాయకులు, కార్యకర్తలు,




జెడ్పీస్ ఇన్చార్జులు, కౌన్సిలర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూతక్షణమే గృహ వినియోగదారులపై మోపినరూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడును కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలిపేయాలి ఆయన కోరారు.ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ యధావి ధిగా కొనసాగించాలి అని ఆయన డిమాండ్ చేశారు.వ్యవసాయ పంపు సెట్లకు వెంటనే కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకమొన్నటికి మొన్న సింహాద్రి పురం హిమకుంట్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో కరెంట్ బిల్లులు కట్టలేదని మూడు రోజులపాటు ఎస్సీలను అంధకారంలో పెట్టారన్నారు. టిడిపి నాయకులు వాపును చూసి బలుపు అనుకుంటు న్నారో, లేక బలుపును చూసి వాపు అనుకుంటు న్నారో అర్థం కాలేదు అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని సాధించడం మంచి పద్ధతి కాదన్నారు. టిడిపి కార్యకర్తలపై వాలిన దోమను చంపినా కూడా రక్తపు మరకలు చూసి 307 కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. ఒక్కసారి ఏదో మోసపోయామని దానినే ఆసరాగా తీసుకోవద్దని ఇకపై జరగ బోయేది చూడాలన్నారు. జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాల పాలనలో ఎస్సీ ,ఎస్టీలకు ఉచిత కరెంటు ఇచ్చాడు అన్నారు.

## బయో వేస్ట్ బర్నింగ్ ఫ్యాక్టరీని మార్చండి :రాయలచెరువు గ్రామస్తులు

ప్రజాభూమి,రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు సమీపంలో గల రాజానగర్ వద్ద నిర్మించిన బయో వేస్ట్ బర్నింగ్ ఫ్యాక్టరీ వెంటనే వేరే చోటుకు తరలించాలని రాయల్ చెరువు సర్పంచ్ మాదాసు మురగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రాయల్ చెరువులో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులు ఆయన పాల్గొని తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బయో వేస్ట్ బర్నింగ్ ఫ్యాక్టరీ నుంచి దుర్వాసనతో పాటు తాగునీరు కూడా కలుషిత మవటానికి అవకాశాలు మెండుగా ఉన్నాయంటనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ వద్దకు బర్నింగ్ కు వచ్చే వాటిలో కొంత భూమిలో పాతి పెడుతున్నట్లు



అనుమానాలు వస్తున్నాయన్నారు. బర్నింగ్ సమయంలో వచ్చే పొగతో బూడిద వస్తుందని, దీంతో పరిసర గ్రామస్తులకు వ్యాపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం సంబంధిత అధికారులు స్పందించి వేరే ప్రాంతానికి మార్చాలని కోరారు. స్పందించిన తాహసిల్దార్ వెంకటరమణ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళదామని చెప్పారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సదస్సులు 34 వినతులు వచ్చాయన్నారు. వీటిని సకాలంలో పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, నాగభూషణం, చిన్నబ్బారెడ్డి, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరిలో వైసీపీ పోరుబాట విజయవంతం..!

### టవర్ క్లాక్ నుంచి విద్యుత్తు కార్యాలయం వరకు ర్యాలీ
### కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసింది : మోహిత్ రెడ్డి

ప్రజా భూమి,చంద్రగిరి:

ఎన్నికలకు ముందు విద్యుత్తు చార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే కరెంటు చార్జీలను విపరీతం గా పెంచేసి ప్రజలను మోసం చేశారని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గంలో కరెంటు చార్జీల పెంపుపై పోరుబాటను నిర్వహించారు. చంద్రగిరి టవర్ క్లాక్ నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జెండాలు చేతబట్టుకుని ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దొంగలు రాజ్యం.. దోపిడి రాజ్యం.. పెంచిన కరెంటు చార్జీలు వెంటనే.. తగ్గించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జగన్మోహర్ రెడ్డి రోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పార్టీ నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు కదిలారు. ఎన్నికలకు ముందు కరెంటు చార్జీలను పెంచమని చెప్పిన కూటమి పార్టీల నేతలు అధికారంలోకి వచ్చిన వెంటనే విపరీతంగా కరెంటు చార్జీలు పెంచి పేద ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మీడియాకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని మాట చెప్పి ఇప్పటి వరకు ఆ మాట ఎత్తకుండా ప్రజలను మోసం చేశారని, ట్రూ అప్ చార్జీల పేరిట కరెంటు చార్జీలు విపరీతంగా పెంచడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతు న్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చెప్పిన హామీలు అన్నీ అమలు చేయాలని, పెంచిన విద్యుత్తు చార్జీలను తక్షణం తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలు తగ్గించేంత వరకు పోరాటం చేస్తామని, జగనన్న నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం చేయడానికి సిద్ధంగా వున్నామని వెల్లడించారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విద్యుత్తు శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి వారికి వినతి



పత్రంఅందించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో పేరు పేరునా వారందరినీ మోహిత్ రెడ్డి పలుకరించి ఆత్మీయతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసియుగంధర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, బుల్లెట్ చంద్ర మౌళిరెడ్డి, యా రాశి చంద్రశేఖర్ రెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, అగరాల దేవా రెడ్డి,హరి ప్రసాద్ రెడ్డి, మాధవరెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, ఒంటి శివశంకర్ రెడ్డి, పసల నాగరాజు, మస్తాన్, విద్యార్థినాయకుడు సూరి,సిద్ధిక్ భాష,ఏ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ఆర్థిక మార్గదర్శి అస్తమయం

ప్రజా భూమి,కడప సిటీ:



శుక్రవారం కడప సిటీ కాంగ్రెస్ ఆఫీసులో మాజీ ప్రధాని మన్మో సింగ్ సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మ న్మోహన్ సింగ్ మరణంతో దేశం ఓ గొప్ప నాయకున్ని కోల్పో యింది.సాధారణ కుటుంబం లో జన్మించిన ఆయన గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగారు.దేశ ప్రజ ల జీవితాలను మెరుగుపరిచే%శీ% దుకు కృషి చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన సం స్కరణల రూపశిల్పి, మన్మోహ న్ సింగ్ కన్నుమూత దేశానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ నా యకులు విచారం వ్యక్తం చేశా రు. ఈ సంతాప సభలో పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, గౌస్ పీర్, కదిరి ప్రసాద్ గౌడ్, సిరాజుద్దీన్,చిన్న కుల్లా యప్పు, శ్యామలమ్మ, రఫిఖ్ ఖాన్, ఏకాదశి భువన్ రెడ్డి, సంజయ్ కాంత, హరి ప్రసాద్ పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ :



ఆర్థికవేత్తగా జీవితాన్ని ప్రారం భించి రాజకీయ నాయకుడిగా దేశాభివృద్ధికి విశేషంగా సేవల %శీ%దించిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి అకాల మరణం భారతదేశానికి తీరని లోటు అని కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ 1991 లో భారత ఆర్థిక వ్యవస్థను స మూలంగా మార్చి,ఆర్థిక సం స్కరణలను ప్రవేశపెట్టి,దేశ అ భివృద్ధికి బలమైన పునాది వే శారు.ఆయన ఆర్థిక సలహాదా రుగా,రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా, ఆర్థిక మంత్రిగా,ప్రణాళిక సం ఘం ఉపాధ్యక్షుడిగా, రాజ్యస భ సభ్యుడిగా ఆరు సార్లు, ప్ర ధాని పదవిలో దశాబ్దం పాటు భారతదేశానికి అమూల్యమైన సేవలు అందించారు. ఆయన ఢిల్లీలోనిఎయిమ్స్ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 92 ఏళ్ల వ యసులో కన్నుమూశారు. అ హంకారం లేని,సూటిగా, సమ ర్థతతో పనిచేసే ఆయన నిజ మైన జెంటిల్మెన్ రాజకీయ నా యకుడనిఆమె కొనియాడారు.కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ తర ఫున ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ప్రార్థించారు.

# ఆర్థికవేత్తకు ఘన నివాళి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



భారత మాజీ ప్రధాని, దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ధీరశాలి, భారతదేశ మాజీ ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి, స్థానిక పోరుమామిల్ల పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు, పిసిసి సభ్యులు అన్వర్ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకుని గొప్ప నాయకుడు అని,ఆర్థిక సంస్కరణలకు తీసుకువచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన గొప్ప నాయకుడని, ప్రతి ప్రశ్నకు ఆయన మౌనంతోనే సమాధానమిచ్చే వారిని, భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రగతి పథంలో నడిపించి,పది సంవత్సరాలు దేశ ప్రధానిగా కూడా చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు అని ఆయనను కీర్తించారు. మన్మోహన్ సింగ్ మరణం యావత్ భారతావనికి తీరని లోటు అని ఆయన పేర్కొన్నారు. పై కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముజాహిద్, సలీం అభిమానులు గులాం గౌస్, చాంద్ భాష, పీరా, ఆజం తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అమెరికాలోని న్యాష్విల్. లో క్రిస్మస్ పండుగ సందర్భంగా జరుగుచున్న. వేడుకల్లో. పాల్గొన్న పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహా దారు. మరియు ఆయన కుమారుడు సందీప్ రెడ్డి అమెరికన్ ఫుట్బాల్ ఇండియన్ కెప్టెన్ ఆన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ అమెరికాలో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ.క్రిస్మస్ పండుగ. ఈ పండుగను 15 రోజులు ముందు నుండి ప్రతి ఇంటి ముందర క్రిస్మస్ తాత మరియు వివిధ రకాలైన బొమ్మలతో అలంకరిస్తారు. క్రిస్మస్ పండుగ కార్యక్రమంలో మన మన ఇండియన్స్ కూడా పాల్గొనడం . జరుగుతున్నది అని ఆయన అన్నారు.

# రెడ్ల సమస్యలను మాజీ సీఎం వైయస్ జగన్ కు వివరించిన ఆర్సిడిఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తు న్న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్సిడిఎస్) అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాజీ సీఎం వైయస్ జగన్ కు రెడ్డి సమస్యల గురించి సవివరంగా తెలపడంతో పాటు రెడ్లపై పెడుతున్న తప్పుడు కేసుల గురించి, రెడ్లు వైఎస్ఆర్ సీపీకి చేస్తున్న సేవలు గురించి, పేద రెడ్ల స్థితిగతుల గురించి తెలియజేశారు. అలాగే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కూడా కలిశా రు. ఈ సందర్భంగా ఆర్సిడిఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈసారి రెడ్లంతా కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుంటామని,రెడ్ల అండదండలు వైయస్సార్సీపి పార్టీకి పుష్కలంగా ఉన్నాయన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ప్రపంచ దివ్యంగుల దినోత్సవంను ఎస్. ఏ కాశినయన మండలమునరసాపురం భవిత సెంటర్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ నిర్మల హాజరు అయి నారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చె అన్ని పథకాలు సక్రమంగా ఉపయోగించు కోవలన్నారు. ఇందులో ఐ ఈ ఆర్ టి శ్రీనువాలురెడ్డి, బి. నరేష్ మరియు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు సమాజ సేవకులు బొల్లు సిద్దయ్య కన్నుమూత

ప్రజా భూమిపోరుమామిళ్ల:



ఉత్తమ ఉపాధ్యాయుడిగా అలుపెరగని సేవలు అందించి, సమాజానికి తన వంతు సేవ చేయాలని తపించిన మహానుభావుడు బొల్లు సిద్దయ్య పోరుమామిళ్లలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూశారు. సుమారు 91 సంవత్సరాల వయసులో కూడా చివరి వరకు ఆయన పదిమందికి సహాయపడాలనే మనస్తత్వం తో జీవించారు. దాదాపుగా 40 సంవత్సరాలు పాటు బద్వేలు నియోజకవర్గ పరిధిలోని పోరుమామిళ్ల, కలస పాడు, కాసినాయన బ్రహ్మంగారి మఠం, బి కోడూరు మండలాల పరిధిలో ఆయన ఉపాధ్యాయులు గా సేవలు అందించారు. బి కోడూరు మండలం అమ్మవారిపేట, జాతివర్తి పల్లె ,అక్క సిద్దు పల్లె, నాయన పల్లె, బాలయ్య పల్లె తదితర గ్రామాలలో ఉపాధ్యా యులుగా పనిచేసి ఆ గ్రామస్తుల మన్ననలు పొందారు. బి కోడూరు మండలం అమ్మవారిపేటలో ఆయన చేసిన సేవలకు గ్రామస్తులు ఎకరం పొలాన్ని కొని ఆయనకు ఇవ్వడం విశేషం. 1991లో ఉపాధ్యాయుడుగా పదవి విరమణ చేసిన ఆయన తన సేవా వృత్తిని కొనసాగించారు. ఒకవైపు ఉపాధ్యాయులుగానే ఉంటూ మరోవైపు పది మందికి సేవ చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుం డేవారు. 1983 నుంచి బ్రహ్మంగారి మఠం నందు శ్రీకృష్ణదేవ రాయ బలిజ కాపు తెలగ ఒంటరి అన్నదాన సంఘాన్ని స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. 1983 వ సంవత్సరం నుంచి ఆయన మరణించేవరకు ఆ సంఘా నికి కార్యదర్శిగా ఉంటూ ఎంతో సేవ చేశారు. బ్రహ్మం గారిమఠంలో ఇవాళ శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ తెలగ భవన సమ కూరడానికి ఆయన మూలస్తంభంలా పనిచేశారు. కలస పాడు మండలం జాతివర్తి పల్లెలో 1933 మే 15వ తేదీన ఆయన జన్మించారు. 1959 అక్టోబర్ 1న ఉపా ధ్యాయ వృత్తిలో మొట్టమొదటిసారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 40 సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా పనిచేసి అందరి మన్ననలు పొందారు. బొల్లు సిద్దయ్యకి ముగ్గురు కుమారులు. వారిలో ఒకరు శివరాం ప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ గా, చంద్రకుమార్ ఉపాధ్యాయులు గా, చివరి కుమారుడు కవి, రచయిత, సామాజికవేత్త బొల్లురామ్మోహన్ కూడా ఉపాధ్యాయులుగా పనిచేస్తు న్నారు. అందరి మన్ననలు పొందిన ఆయన ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలియ జేశారు. ఆయన అంత్యక్రియలు పోరుమామిళ్ల లో నిర్వహించారు. ఆయన పార్థివ దేహానికి పూల మాలేసి బద్వేల్ నియోజకవర్గం వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, సంఘ నాయకులు నివాళులు అర్పించారు.

# రంగసముద్రం పంట కాలువలు కుంటలు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని తీసుకోవాలి

## - సిపిఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల:






రెవెన్యూ సదస్సులో పంట కాలువలు, కుంటలు , వెంచర్లు వేసుకొని ఆక్రమించుకొని లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న భూ బకాసురులపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం రెవెన్యూ సదస్సులో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ వారి బృందంతో తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని రంగ సముద్రం పంచాయతీలో రెవెన్యూ సదస్సు లో సిపిఐ బృందంతో రెవెన్యూ అధికారు లకు వినతిపత్రం ఇచ్చి ప్రభుత్వ కుంటలు పంట కాలువలను కాపాడి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని వారన్నారు.అలాగే పోరుమామిళ్ల చెరువు నుండి రంగసముద్రం చెరువుకు నీళ్లు వెళ్ళు పంట కాలువ చైతన్య స్కూలు, ఆర్టీసీ బస్టాండు, వెంకటేశ్వర స్కూలు వెనుక భాగము ఆక్రమణలు తొలగించి కాలువను రంగసముద్రం చెరువు కాలువకు కలపాలని, మరకతవ నుండి బెల్లగోడు కాలువ పై ఆక్రమణంలో పూడిక తీసి రంగసముద్రం చెరువుకు నీళ్లు చేర్చి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు రంగసముద్రం పంచాయతీలోని చెరువు పోరం బోకు 226 సర్వేనెంబర్ లో ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అలాగే నీలాయికుంటా, పెద్ద నరవ కుంట, కమలమ్మ ఇంటి వద్ద ఉన్న కుంట లను ఆక్రమణ వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే నర్సింగ్ పల్లె పోవు దారిలో కాలువ పోరంపాకు భూమి, రంగసముద్రం పోవు దారి నుండి నర్సింగ్ పల్లె పొలాల వెంబడి వెళ్ళు గుర్రాల బాటను పునరుద్ధరించి రైతులకు పొలాలకు వెళ్లేందుకు రాస్తాను ఏర్పాటు చేయాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి అధికారులకు వెంటనే చర్యలు తీసుకుని పక్షంలో రిలే దీక్షలు చేపట్టి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సనమాల చెన్నయ్య, వీరయ్య, పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక రెవెన్యూ సదస్సులు

## రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



గత ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలను నివారిం చేందుకే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగు తుందని రాజంపేట టీడీపీ ఇంచార్జ్ సుబ్రహ్మ ణ్యం పేర్కొన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రమైన ఒంటిమిట్టలో శ్రీ శిశు సంక్షేమ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు ఈ సందర్భం గా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎక్కడ జరగని విధంగా మన రాష్ట్రంలో భూ ఆక్రమణలు జరిగాయని వాటిని నివారించేందుకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇది రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వమని రైతుల మెడకు ఉరితాడు బిగించే ల్యాండ్ టైటిల్ ఆక్ట్ ను ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల లోనే రద్దు చేయడం జరిగిందన్నారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారుభూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేదల భూములు ఆక్రమించుకున్న గుండాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, 22 A భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువు 45 రోజుల లో సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

అధికారులు రెవెన్యూ సదస్సులను సీరియస్ గా తీసుకుని భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గురించి ప్రజలకు అవగాహనకల్పించాలన్నారు.రాబోయే రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు సిబ్బంది తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు,ఈ సందర్భంగా ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం బాధితుల నుంచి ఆర్జీలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్వీ రమణ, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు,మండలం తహసిల్దార్ రమణమ్మ, బీసీ నాయకులు మీనిగా వెంకటరమణ,డిప్యూటీ తాసిల్దార్ గౌరీ, ఆర్ఐ భాస్కర్ రెడ్డి,చెరువు చైర్మన్ పాటూరి గంగిరెడ్డి, అంగదాల వెంకటసుబ్బయ్య, నరసన్న గారి పల్లి ఈశ్వరయ్య,పత్తి సుబ్బరాయుడు, రోశయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ...మనందరి భాద్యత సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య

ప్రజాభూమి పులివెందుల టౌన్



దోమల నియంత్రణ మన అందరి బాధ్యత అని సభ్యుని అధికారి సిద్దయ్య అన్నారు శుక్రవారం ఆయన పులివెందుల అర్బన్ పరిధిలోని చిన్నరంగాపురం లో డ్రై -ఫ్రైడే సందర్భంగా ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో ఆరోగ్య కార్యకర్త శైలజ, ఆశా కార్యకర్త నాగేశ్వరీ పాల్గొన్నారు.

# ముగిసిన వైఎస్ జగన్ పులివెందుల పర్యటన- అడుగు అడుగునా జగన్ కు నీరాజనాలు

## రోడ్డు మార్గాన బెంగళూరు పయనం

ప్రజాభూమి, పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగు రోజుల పులివెందుల పర్యటన శుక్రవా రంతో ముగిసింది.బెంగళూరు నుంచి ఇడుపులపా యకు చేరుకుని దివంగత సీఎం వైఎస్సార్ సమాధి వద్ద నివాళులర్పించి అక్కడి నుంచి నేరుగా పులివెందులలోని భాకరాపురంలో ఉన్న తన క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ప్రజలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు ఆయనను కలిసి పలుసమస్యలను విన్నవించా రు. రెండో రోజు క్రిస్మస్ పండుగ సందర్భంగా సిఎస్ఐ చర్చిలో జగన్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు వైయస్ జగన్మో హన్ రెడ్డి నాలుగు రోజుల పర్యటనలో జిల్లాలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతోపాటు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. నాలుగు రోజుల పర్యటన లో వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలను పేరుపేరునా ఆప్యాయంగా పలకరిం చారు. హెలికాప్టర్ లో పోవడానికి వాతావరణం అనుకూలించకపోవడంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరుకు రోడ్డు మార్గాన పయనమయ్యా రు.ముగించుకుని తిరిగి ఆయన బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. రహదారి వెంబడి ప్రతి గ్రామంలో వైయస్ జగన్మోహన్ రెడ్డికి అభిమానులు నీరాజనాలు పలికారు. అభిమానులకు అభివాదా లు తెలుపుతూ ఆయన ప్రయాణం సాగించారు.

# మాజీ ప్రధానమంత్రి కి నివాళి

ప్రజా భూమి, ముద్దనూరు



స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గస్తులైన మాజీ ప్రధాన మంత్రి,గౌ,శ్రీ,డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి YSRCP మండల కన్వీనర్.శ్రీధర్ రెడ్డి, నివాళి స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో నాయకుల,కార్యకర్తలతో కలసి నివాళులర్పించి కొద్దిసేపు మౌనం వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఆర్థిక సంస్కరణ లతో ముందుకు నడిపించిన ప్రధాన మంత్రులలో ఆయన ఒకరుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య మునిరెడ్డి,శ్రీనివాసులు,వెంకట్ ఆర్ట్స్,కిషోర్, తదితరులుపాల్గొన్నారు.

ప్రజాభూమి

సత్యసాయి, అనంతపురం

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు

ప్రజాభూమి, ముదిగుబ్బ



భారత మాజీప్రధాని, ఆర్థిక సంస్కరణవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల ముదిగుబ్బ కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళు లర్పించారు. ఆ పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ మనదేశంలో పేదల కోసం ఉపాధి హామీ పథకం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం ఉన్నన్నాళ్లు మన్మోహన్ సింగ్ అన్నితరాల ప్రజలకు గుర్తుంటాడని అన్నారు. సన్నా చిన్న కారు రైతులకు మొదటిసారి పీఎం అయిన వెంటనే 72వేలకోట్ల ఫోన్ రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపిన మేధావని, రాజకీయాల్లో నైతిక విలువలకు కట్టుబడి పనిచేసిన మహోన్నతుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ నిషార్ గోగుల రమణ అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి

### -స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయండి-యుటిఎఫ్ నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవ సరం ఉందని యుటిఎఫ్ రాష్ట్ర జిల్లా నేతలు సూచించారు. కాకినాడలో నిర్వహించే యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శు క్రవారం హిందూపురం లో ఆ నాయకులు ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మి రాజా, కోటేశ్వ రప్ప యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జీవో నెంబర్ 117ను రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు శాపంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. పిఆర్సీ ప్రకటించే లోపు మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. జనవరి 5, 6, 7, 8 వ తేదీలలో కాకినాడలో జరిగే స్వర్ణోత్సవ మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు జిహెచ్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి మారుతీ శ్రీనివాస్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహంతేష్, చెన్నకేశవులు, అనిల్, హనుమంతప్ప, చంద్రశేఖర్, శంకరప్ప, సుల్తాన్, రంగనాథ్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి

### -కళాశాల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ యూనిఫామ్ పంపిణీ చేసిన విదేశీయులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో ఆదర్శ పౌరులుగా పరిగణించబడతారని శ్రీలంక దేశానికి చెందిన ప్రముఖ వక్త నిర్మలన్ పేర్కొన్నారు. స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో "వ్యక్తిత్వ వికాసం" పై జరిగిన సెమినార్ కి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. విద్యార్థి యువత సేవా గుణాన్ని పెంపొందించుకొని సమాజానికి తమ వంతు సహాయాన్ని అందించాలన్నారు. డ్రగ్ రహిత సమాజం కోసం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ సేవలను కొనియాడుతూ ఇటీవల జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికై, పాల్గొన్న కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సాయిహర్షితను ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం 110 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యూనిఫామ్, క్యాప్స్, పెన్నులు బహూకరించారు. దాతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రగతి, సీనియర్ అధ్యాపకులు ఎల్. ఆర్.రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. బోజప్ప, డా. ప్రకాష్ రావ్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి బండారు బాలాజీ రూ.2,01,116 వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో గాంధీ సర్కిల్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కోసం చౌడేశ్వరి ఆలయ ధర్మకర్త బండారుబాలాజీ, ఆయన కుమారుడు బండారు ప్రవీణ్ రూ.2,01,116/- వితరణ గావించారు. ఈ మేరకు శు క్రవారం సంబంధిత విరాళాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, సంబంధిత విరాళాన్ని అందించిన బండారు బాలాజీ కుటుంబాన్ని ఆలయ కమిటీలో కమిటీ శాశ్వత సభ్యత్వంగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆలయ నిర్మాణానికి వితరణ గావించడం పట్ల బండారు బాలాజీ కుటుంబానికి కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు చంద్రమోహన్, కౌన్సిలర్ రాఘువేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అనఘా వ్రతం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ఆర్పిజిటు రోడ్డు లో ఉన్న దత్తదర్శిని లో శు క్రవారం అనఘా దేవి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. అనఘాదత్త ట్రస్టు స్థానిక చైర్మన్ విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో ఉదయం నుండి పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రుద్రాభిషేకం, లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. అనంతరం అనఘా దేవి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్ఛారణ ల నడుమ వ్రతాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 2025 నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ, హిందూపురం ప్రాంతంలో అనఘాదత్తాశ్రమం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం బెంగళూరుకు చెందిన రాజేశ్వరి దేవి 27 సెంట్లు స్థలాన్ని వితరణగా అందజేసినట్లు తెలిపారు. ఈ స్థలాన్ని మైసూరు కు చెందిన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమానికి అందజేయడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 17వ తేదీన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఇక్కడికి విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ స్టేడియం స్థలంలో ఆక్రమణలు- కొనసాగుతున్న నిర్మాణాలు

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండల కేంద్రంలో కస్తూర్బాయ్ కాలనీ వద్దఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ మినీ స్టేడియంకు కేటాయించిన స్థలంలో ఆక్రమణలు ఎక్కువయ్యాయి. వాటిపై పత్రికలలో ఎన్ని కథనాలు వచ్చినా, ఎంతమంది ఫిర్యాదులు చేసిన, ధర్మవరం ఆర్డీవో, ముదిగుబ్బ తహసిల్దార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఆక్రమణదారులు యదేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. మరికొందరు లక్షలాది రూపాయలకు అమ్మ చేసుకోవడం జరుగుతుంది. సర్వే నంబర్ 1190-1, 1190-3 పైకి ప్రభుత్వ భూమిని మినీ స్టేడియం కు 2013లో ప్రభుత్వం కేటాయించింది. అందులో రూ.2 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు మాజీ ఎమ్మెల్యేలైయినా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఒకసారి గోనుగుంట్ల సూర్యనారాయణ ఒకసారి శిలాఫలకాలు వేయడం జరిగింది.కానీ అక్కడ నిర్మాణ పనులు మాత్రం నేటికీ చేపట్టలేదు. దీంతో యేటికేటికి ఆ 5 ఎకరాలు ఆక్రమణలకు గురై తగ్గిపోతోంది. అదేవిధంగా సర్వేనెంబర్ 826 లో ప్రభుత్వం పేదలకు ఇంటి పట్టాల కోసం సేకరించి వెంచర్ వేసి 2012 నుండి2019 వరకు ప్రభుత్వం పలువురికి పంపిణీ చేయడం చేయగా వాటిలో కొందరు నిర్మాణాలు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే ఆకాలనీలో ప్రభుత్వం ఫ్యూచర్ నీడ్స్ కొరకు వదిలిన సుమారు ఎకరంకు పైగా (కోటికి పైగా విలువచేసే స్థలం) పలువురు రియల్టర్లు, రాజకీయ నాయకులు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడం జరుగుతోంది. వీటి పైన ఇక్కడి ఎమ్మెల్యే, మంత్రి అయినా సత్యకుమార్, ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు-ఏఐసీసీ సభ్యులు కేటి శ్రీధర్

### -ఘన నివాళులర్పించిన కాంగ్రెస్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఏఐసీసీ సభ్యులు, సేవా మందిరం సంస్థ చైర్మన్ కేటి శ్రీధర్ పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో సేవా మందిరం సంస్థ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేటీ శ్రీధర్ మాట్లాడుతూ, భారతదేశానికి ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఎనలేని సేవలు అందించాలని కొనియాడారు. ఆయన మృతి యావత్ భారతదేశానికి తీరని లోటని విచారణ వ్యక్తం చేశారు. అదే విధంగా హిందూపురం పట్టణం లోని ఇందిరాగాంధీ సర్కిల్ లో స్వర్గీయ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ కిరణ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పరిచయం అక్కరలేదని, ఆయన ఆర్థిక శాస్త్రానికి ఒక నిఘంటువుగా పేర్కొన్నారు. పంజాబ్ లోని ఒక కుగ్రామంలో జన్మించి దేశ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి ఆర్థిక శాస్త్రవేత్తగా భారత ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారునిగా, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, అనంతరం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశానికి రెండు పర్యాయాలు ప్రధానిగా పదవిని చేపట్టి కనీసం తన వ్యక్తిగతం మీద ఒక్క అవినీతి మరకలేకుండా తన రాజకీయ జీవితాన్ని గడిపారని తెలిపారు. విపక్షాల సవాళ్లకు తాను మౌనంగానే తన పని ద్వారా విపక్షాలకు జవాబు ఇచ్చిన మహర్షి మన్మోహన్ సింగ్ అన్నారు. మన్మోహన్ సింగ్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి, భారతదేశానికి తీరని లోటని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆశయ సాధన కోసం కంకణ బద్ధులై ఉంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షాహిద్, కలేమ్, హనుమంతరాయుడు, జియా, సలాం, రియాజ్ యూత్ కాంగ్రెస్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం



రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. గత మూడు నెలల్లో రెండు పెద్ద ప్రమాదాలు జిల్లాలో జరిగాయని, ప్రమాదాల నివారణ పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడం చాలా సీరియస్ నెస్ విషయమని, వాటి నివారణకు కృషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందేలా చూడాలని, ఈ విషయమై మానవతా దృక్పథంతో ఆలోచించాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీ పరిధిలో బస్సు డ్రైవర్లకు నిత్యం హెల్త్ చెకప్ చేయించాలని, వారికి శిక్షణ కూడా ఇవ్వాలని, దూర ప్రాంతాల బస్సులకు వెళ్లే డ్రైవర్లకు విరామ సమయాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే 37 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరగగా, ఆయా బ్లాక్ స్పాట్లలో సంబంధిత అన్ని శాఖలు కలిపి జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగిందని డిటిసి తెలుపగా, బ్లాక్ స్పాట్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, ప్రమాదాలు జరిగే స్థలం అని సూచిక బోర్డులను, లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గుడ్ సమారిటన్ కు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను, అధికంగా వాయిస్ సౌండ్ వచ్చే బైక్ సైలెన్సర్ పై కేసులు నమోదు చేయాలని, హెల్మెట్ ఉపయోగించని వారిపై, సెల్ ఫోన్ పెట్టుకుని డ్రైవింగ్ చేసే వారిపై ఫైన్ వసూలు చేయాలన్నారు. ఆర్.అండ్.బి పరిధిలో ఉన్న రహదారులకు జనవరిలోపు రహదారుల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్లు పెట్టుకున్న వారికి ప్రతినెల బహుమతులు ఇవ్వాలని, అలాంటి వారిని గుర్తించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, డిటిసి వీర్రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, నేషనల్ హైవే మేనేజర్ టెక్నికల్ మురళీకృష్ణ, నగరపాలక సంస్థ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ వసంతలత, ఆర్.అండ్.బి ఈఈ జేపీ.రెడ్డి, ఆర్డిటి కోఆర్డినేటర్ తిప్పేస్వామి, పాల్గొన్నారు.

## వినియోగదారుల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వం

### -అమలు కాని ఎన్నికల హామీలు
### -పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ వైకాపా నిరసన ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అన్ని విధాల ప్రజలను ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచుతోందని హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ దీపికా వేణు రెడ్డి విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏమాత్రం అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దన్నారు. ప్రజలపై పెనుభారంగా మోపిన చార్జీలను నిరసిస్తూ శుక్రవారం వైకాపా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ సర్కిల్ నుండి విద్యుత్ డిఈ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యాలయం ముందు నిరసన తెలిపి విద్యుత్ శాఖ ఇంజనీర్ కు పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అదనపు భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరించాలని, ప్రజలపై మోపితే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఆరు నెలల పాలనలో ప్రజలకు విద్యుత్ షాక్ ఇచ్చిందని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీలను పెంచేది లేదని, అలాగే నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, వీలైతే చార్జీలు తగ్గిస్తామని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీల్ని నాయకులు గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.15 వేల కోట్లకు పైగా రాష్ట్ర ప్రజానీకంపై భా రం వేయడం దుర్మార్గమని విమర్శించారు. వెంటనే సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకుని, ప్రజలపై భారం లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జబీవుల్లా, కౌన్సిలర్లు షాజియా, మల్లికార్జున, ఆసీఫ్, వైసిపి నాయకులు వేణురెడ్డి, పురుషోత్తం రెడ్డి, మార్కెట్ చాంద్ భాష, నాగమణి, నాగరాజు, రాము, రామ్మూర్తి, రామకృష్ణా రెడ్డి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల బాదుడుపై కళ్యాణదుర్గంలో వైసీపీ పోరుబాట

### కూటమి ప్రభుత్వం పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి.

ప్రజాభూమి, అనంతపురం (కళ్యాణ్ దుర్గం)



రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం లో పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, బోయ తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విద్యుత్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యుత్ అధికారులకు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసిలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, గ్రామపంచాయతీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల పార్టీ కన్వీనర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిశ్రమల స్థాపనకు పర్యావరణ అనుమతులు తప్పనిసరి..

### -ఆర్డీవో ఆనంద్ రావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పరిశ్రమలు స్థాపించాలంటే తప్పనిసరిగా ఆ స్థానిక ప్రజల అభిప్రాయాల మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పెనుకొండ ఆర్డిఓ ఆనందరావు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట, గోళ్లాపురం ప్రాంతాల్లో నియోజిన్ ప్రాపర్టీస్ లిమిటెడ్ 350 ఎకరాల్లో స్థాపించనున్న పరిశ్రమల పార్కు ఏర్పాటు కోసం పర్యావరణ అనుమతుల నిమిత్తం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆయా గ్రామాల ప్రజలు, ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆంధ్రా, కర్ణాటక పర్యావరణ సంస్థలతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశ్రమల స్థాపన కోసం ఆయా గ్రామాల్లో ప్రజల నుండి అభిప్రాయల సేకరణ కోసం గ్రామ సభ నిర్వహించామన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బ తినకుండా పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే ప్రాంతంలో పర్యావరణం ఏమాత్రం దెబ్బతినకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా పారిశ్రామికవేత్తలపై ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామసభల ద్వారా వచ్చిన అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి అందుకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ ముని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677